PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 01.06.2012, శుక్రవారం
సంపుటి : 31 సంచిక : 52
పేజీలు : 20, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...
Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్
పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)



# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

- జనపథ్ కక్ష... జైలు శిక్ష...

# జగన్‌కు జనమే రక్ష





- తల్లడిల్లిన తల్లి... వణుకుతున్న ఢిల్లీ
- "విజయ"మ్ము నిశ్చయమ్ముగా...

అతను నాగుపాము తోకను తొక్కాడు. పాము కోపంతో బుసకొట్టింది. అయినా అతను లెక్కచేయలేదు. నువ్వెంత, నీ అధికారమెంత... నీకు నా మీద బుసకొట్టేంత సీన్ లేదంటూ అతడు తేలిగ్గా చెప్పేసి వచ్చేసాడు. దాంతో నాగుపాము మరింతగా పగబట్టింది... బుసలుకొడుతూ ఆవేశంతో రగిలి పోయింది. తన కాటుతో మహామహులనే మట్టికరిపించిన నాకు ఈ బుడతడు సవాల్ విసురుతాడా? అని అహంకారం ప్రశ్నించింది. ఇంకేముంది తన నోటికి సిబిఐ కోరలు తగిలించుకుంది. అదనుచూసి ఆ యువకుడిని కాటేసింది. పగబట్టిన ఆ నాగుపాము కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అయితే, ఆమె కాటుకుబలైన యువకుడు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి. (మిగతా 17వ పేజీలో)


- తెరపైకి...

# మహానేత మరణం



జగన్‌ని అరెస్టు చేసిన తరుణంలో దిల్‌కుషా గెస్ట్‌హౌస్ ముందు దీక్షచేపట్టిన వై.యస్.విజయమ్మ, తన భర్త, జనహృదయవిజేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి మరణంపై తనకు అనుమానాలున్నాయని, వాటిని నివృత్తి చేయకపోగా ఇప్పుడు తన బిడ్డని కటకటాల పాలుచేశారని, అసలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ కుటుంబాన్ని ఏం చేయాలను కుంటున్నాయో? అర్థంకావడంలేదని ఆవేదన చెందారు. కాంగ్రెస్‌పార్టీని విజయపథంలో నడిపించి రెండుసార్లు అధికారంలోకి తెచ్చినందుకు తన భర్తకు ఆ పార్టీ ఇస్తున్న బహుమానం ఇదేనా? అని గద్గదస్వరంతో ప్రశ్నించారు.

వై.యస్‌ది నిజంగా ప్రమాదమేనా...? లేక మిస్టరీయా... ఈ సందేహం ఒక్క విజయమ్మదేకాదు రాజశేఖరరెడ్డిని అభిమానించే వేలాది కుటుంబాలని, ఆయనను ఆరాధ్యదైవంగా భావిస్తున్న లక్షలాది మంది తెలుగువారిని వేధిస్తున్న ప్రశ్న ఇది. "రాజన్న" బయలుదేరిన దగ్గర నుండీ ఆయన భౌతికదేహం లభించే వరకూ అన్నీ అనుమానాస్పదమైన సంఘటనలే. వాతావరణం అనుకూలించక (మిగతా 13వ పేజీలో)



● జైలుకు జగన్

# స్పందించిన జనం... స్తంభించిన జీవనం

వైయస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో జిల్లా అంతటా ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ముందుగానే అప్రమత్తం కావడంతో ఎక్కడికక్కడ ఆందోళనలను అణగదొక్కుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చేసారు. ఆదివారం సాయంత్రమే జగన్‌ను అరెస్ట్ చేసారన్న వార్తలు గుప్పుమన్నాయి. అంతకు రెండురోజుల ముందునుండే సీబీఐ జగన్‌ను విచారిస్తుండడం, జగన్‌ను అరెస్ట్ చేస్తారనే వూహాగానాలు వుండడంతో ప్రజల్లో ఇదే హాట్‌టాపిక్ అయ్యింది. ఆదివారం సాయంత్రం 7.20గంటల ప్రాంతంలో జగన్‌ను అరెస్ట్ చేసారనే విషయం తెలిసిపోయింది. అయితే అంతకుముందే ఉన్నతాధికారుల నుండి వచ్చిన ఆదేశాలతో పోలీసులు అలర్ట్ అయ్యారు. నెల్లూరులోని విజయమహల్ గేటు వద్దగల రాజన్నభవన్‌లో వైయస్సార్ సిపి నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్‌యాదవ్, రూప్‌కుమార్‌లను అరెస్ట్‌చేసి బాలాజీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గాంధీబొమ్మ వద్ద ధర్నా కోసం వస్తున్న వైయస్సార్‌సిపి కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. జగన్ అరెస్ట్ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నెల్లూరులో గంభీర వాతావరణం నెలకొంది. పలు వ్యాపార, వాణిజ్య సంస్థల వాళ్లు ఎక్కడ ఆందోళనలు జరుగుతాయోనని స్వచ్ఛంధంగా తమ షాపులను మూసేసి వెళ్లారు.


మేకపాటి, కాకాణి, కొమ్మిలను అడ్డుకుంటున్న పోలీసులు

జగన్ అరెస్ట్‌ను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం జిల్లా అంతటా బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ ప్రభావంతో ఎక్కడి డిపోలలో అక్కడే ఆర్టీసీ బస్సులను నిలిపివేసారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూసివేసారు. రోడ్ల మీద వైయస్సార్‌సిపి కార్యకర్తలు పెద్దగా లేకున్నా ప్రజలు, వ్యాపారులు బంద్‌కు సహకరించారు. ట్రంకురోడ్డులోని వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు దర్గామిట్టలోని వైయస్సార్ సిపి కార్యాలయం నుండి బయలుదేరిన ఆ పార్టీ నాయకులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని గృహనిర్బంధంలో వుంచారు.

పోలీసులు శాంతియుత నిరసనలను అడ్డుకోవడం తగదని, తాము ప్రజాస్వామ్యంలో వున్నామో? నియంతృత్వ పాలనలో వున్నామో? అర్థం కావడం లేదని ఈ సందర్భంగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

నెల్లూరు నగరంతో పాటు కావలి, గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, ఆత్మకూరు, వింజమూరు, బుచ్చి, కలిగిరి, మర్రిపాడు తదితర ప్రాంతాలలో బంద్ ప్రభావం బాగానే కనిపించింది.


బంద్‌తో నిర్మానుష్యంగా ట్రంకురోడ్డు

## ప్రజాదరణ కాంగ్రెస్‌కే!

- డి.యస్.



గత ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్‌పార్టీనే ప్రజలు ఆదరిస్తారని మాజీ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ డి.శ్రీనివాస్ పేర్కొన్నారు. మే26వ తేదీన నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించడం కోసం ఆయన నెల్లూరొచ్చారు. ఈ సందర్భంగా ఇందిరా భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.యస్. హయాంలో ప్రవేశపెట్టిన పథకాలన్నీ కాంగ్రెస్‌వేనని, నేటికి కూడా ఆ పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలు కాంగ్రెస్‌నే గెలిపిస్తారన్నారు. నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని డి.యస్. అన్నారు. టి.సుబ్బరామిరెడ్డికి ప్రజలతో మమేకం కావడం, వారి సమస్యలు తీర్చడం అంటే ఎంతో ఇష్టమని, ఆ వ్యక్తిత్వమే ప్రజలలో ఆయనపట్ల అభిమానాన్ని పెంపొందిస్తుందన్నారు.

సమావేశంలో ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షులు చాట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


గునపాటి శ్రీధర్‌రెడ్డిగారి సారధ్యములో...

# గునపాటి లే-అవుట్

మా గునపాటి లే-అవుట్ నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ విస్తరణలో చేరివున్నదని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.




• నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి 10ని॥ల ప్రయాణం • ప్లాట్ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే స్వంత ఇల్లు
• కట్టుకునేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు • విశాలమైన రోడ్లు • పక్కా వాస్తు
• మంచినీటి సౌకర్యం • డ్రైనేజీ సౌకర్యం • విద్యుత్ సౌకర్యం • 24 గంటలూ రవాణా సౌకర్యం

31 వసంతాలు పూర్తి చేసుకుని 32వ వడిలో అడుగిడుతున్న నెల్లూరీయుల ప్రియపుత్రిక లాయర్ జాతీయ తెలుగు వారపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.


TALACHEERU RAGHAVENDRA
Managing Director

GUNAPATI LAY-OUT
FOR RESIDENTIAL PLOTS, NarayanaReddy Peta GramPanchayat, Nellore Mandal, SPSR Nellore Dist.,
M/s LAKSHMI NARAYANA PROPERTIES
D.No. 15/465, Venkataramapuram, Nellore. Ph: 0861 - 2340066. e-mail : arun.gattamaneni@gmail.com

Contact : 0861 - 2340066, 98666 82883, 98487 96855, 99898 61136.

# నెల్లూరును... అగ్రభాగాన నిలుపుతా

- టి.సుబ్బరామిరెడ్డి



కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న టి.సుబ్బరామిరెడ్డి, పక్కన ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరుజిల్లాను అభివృద్ధి పథాన అగ్రభాగంలో నిలుపుతానని నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి అన్నారు. మే27న ఆయన నెల్లూరు మినీబైపాస్‌లోని సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఇంటివద్ద జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వున్న పారిశ్రామికవేత్తలనే కాదు, అంతర్జాతీయంగా పేరుమోసిన పారిశ్రామికవేత్తలను సైతం నెల్లూరుకు తీసుకొచ్చి, వారిచేత పరిశ్రమలు పెట్టిస్తానని, నెల్లూరును ఒక పారిశ్రామిక హబ్‌గా మారుస్తానని అన్నారు. రైల్వేపరంగా నెల్లూరుజిల్లాకు రావాల్సిన ప్రాజెక్టుల కోసం కృషి చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమం సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వేలాదిమంది కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వై.వి.రామిరెడ్డి, స్వర్ణా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతో పాటు... మీ గుండెల్లో చోటివ్వండి!



మే 27వ తేదీ కోవూరు మండలంలోని కోవూరు, పడుగుపాడు, ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు గ్రామాలలో నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆయన్ను తమ భుజాలపైకెత్తుకుని ఊరేగించారు. సుబ్బరామిరెడ్డిని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. టీఎస్సార్ రావడంతో కార్యకర్తలు ఆనందంతో నృత్యాలు చేయగా, టీఎస్సార్ కూడా వారితో కలిసి ఎంతో ఉల్లాసంగా గడిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుద్దేశించి సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ... మీ ఆశీస్సులు కోరి వచ్చాను... మీ మనసుల్లో చోటు కోసం వచ్చాను... మీరు ఆదరించి, అభిమానించి ఆశీర్వదిస్తే మీకు సేవ చేసుకుంటూ గడిపేస్తానన్నారు. ధనం, అధికారం శాశ్వతం కాదు, మీ ప్రేమాభిమానాలే శాశ్వతమన్నారాయన. జన్మభూమి ఋణం తీర్చుకోవాలనే తపనతోనే ఇక్కడ నుండి పోటీచేస్తున్నానని, మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించమని కోరారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనేదే నా ముందున్న లక్ష్యం. జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తాను. తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాను. పడుగుపాడు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు తనకు ఒకసారి అవకాశమిస్తే ఆజన్మాంతం వారికి ఋణపడి వుంటానన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించే సుబ్బరామిరెడ్డిని మన ఎంపీగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. సుబ్బరామిరెడ్డిని గెలిపిస్తే నెల్లూరు జిల్లా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తన సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎటువంటి మచ్చలేని సుబ్బరామిరెడ్డిని మన ప్రతినిధిగా లోక్‌సభకు పంపాల్సిన అవసరం వుందన్నారు. సుబ్బరామిరెడ్డి తన మంచి తనంతోనే ఎన్నో అభివృద్ధి పనులను జిల్లాకు తీసుకురాగలడన్నాడు.



తమ అభిమాన నాయకుడిని భుజాలకెత్తుకున్న జనం

ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సి.వి.శేషారెడ్డి, సన్నపరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, చెంబేటి పెంచలయ్య, జెట్టి గోపాల్‌రెడ్డి, సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.


SSC-2012 ఫలితాలలో... ఎవరూ ఊహించని గ్రేడ్‌లు... ఎవరూ సాధించని పాయింట్లు...



K.V. RATNAM garu
EDUCATIONALIST

భవిష్యత్ తరాలకు ముందుచూపు...
కొత్త, కొత్త చరిత్రలకు కొదవలేనిది "రత్నం"

రాష్ట్ర స్థాయిలో "రత్నం" విద్యా విధానానికి ఎప్పుడూ ఓ రాజముద్రగా ఉంది

నేటి SSC ఫలితాలపై మార్పులు ముందుగానే ఊహించాం... తదనుగుణం ప్రణాళికలు సిద్ధం చేశాం.
ఈ కీలక మార్పులలోను అద్భుత ఫలితాలతో స్పష్టమైన విజయాలను సాధించి ప్రభంజనం సృష్టించాం

ఇంకెప్పుడూ... ఇంకెవరూ సాధించలేని మార్కు
STATE EVER BEST MARK 595/600
P. VENKATA SAI
HT. No. 11171052

2010-11 SSC ఫలితాలలో... ఎ.పి. స్కూల్ సెకండరీ బోర్డు చరిత్రలో సువర్ణ మార్కులతో స్థిరస్థాయిగా నిలిచేలా సరికొత్త చరిత్ర సృష్టించిన "రత్నం"

ఈ విజయాలకు కారకులైన నెల్లూరు, తిరుపతి మరియు హైదరాబాద్ అధ్యాపకులకు,సిబ్బందికి, తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. స్థలాభావం వలన మాకు వచ్చిన అన్ని గ్రేడ్‌లను ప్రచురించలేకపోతున్నాము. గమనించగలరు.



పెదతాపోలూరు
GPA 10/10
K. Yaswanth Srinivas
H.T. No.1217112410



హరనాథపురం
GPA 10/10
M. Rakesh Reddy
H.T. No.1217109717

9.8/10 — 26 మంది విద్యార్థులు
9.7/10 — 77 మంది విద్యార్థులు
9.5/10 — 85 మంది విద్యార్థులు
9.3/10 — 98 మంది విద్యార్థులు
9.2/10 — 89 మంది విద్యార్థులు
9.0/10 — 71 మంది విద్యార్థులు

అడ్మిషన్ల కొరకు సంప్రదించండి

హరనాథపురం స్కూల్స్ (డే & రెసిడెన్షియల్) : 8790042323
పెదతాపోలూరు (డే & రెసిడెన్షియల్) : 8106600033
ధనలక్ష్మీపురం RPS (డే & రెసిడెన్షియల్) : 9963342010
సరస్వతినగర్ స్కూల్స్: 7702000055
గూడూరు : 7702000062
కావలి : 8985271824
బుచ్చి : 7702333325
కోవూరు : 7702000070

రత్నం స్కూల్స్ నెల్లూరు
డే & రెసిడెన్షియల్ స్కూల్స్

PDF Compressor Free Version



# 'ప్రభా'తం

భారత రాజకీయాలలో హత్యలుండవు... అన్నీ ఆత్మహత్యలే ! ఎవరి నెత్తిన వాళ్లు చెయ్యిపెట్టుకునే భస్మాసుర రాజకీయాలెక్కువ. ఇక్కడ ప్రతిభ ఆధారంగా ఏ రాజకీయపార్టీకి అధికారం రాదు. అధికారంలో వున్న పార్టీ ఆత్మహత్యకు పాల్పడితే మరోపార్టీకి అధికారం వస్తుంది. అధికారంలో వున్న పార్టీ పొరపాట్లే ప్రతిపక్షపార్టీకి వరంగా మారుతుంటాయి. అంతేతప్ప ఏ రాజకీయపార్టీకి సొంత ఇమేజ్ వుండదు. ఇప్పుడు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా వున్న భారతీయ జనతాపార్టీకి ఇలాంటి వరమే లభించింది.

కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వ వైఫల్యాలు ప్రతిపక్ష ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయి. మరి ఆ అనుకూల వాతావరణాన్ని ఎన్డీఏ ఎంతవరకు సద్వినియోగం చేసుకోగలుగుతుందన్నదే ప్రశ్న?

కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం అంటే ప్రజలకు విరక్తి పెరిగింది. యూపిఏ అన్ని రంగాలలోనూ దారుణంగా చెడిపోయింది. ఈరోజు ఎన్నికలు నిర్వహించినా ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు, అంతగా యూపిఏ వైఫల్యం చెందింది.

కాని అదే సమయంలో యూపిఏకు ప్రత్యామ్నాయంగా వున్న ప్రధాన రాజకీయకూటమి ఎన్డీఏ. ఈ కూటమిలో పెద్దపార్టీ బీజేపీ! 1980దశకంలో పుట్టిన ఆ పార్టీ ప్రస్థానం 2సీట్లతో మొదలై 200సీట్ల దాకా ఎదగడం తెలిసిందే! దేశ రాజకీయాలలో కాంగ్రెస్ తర్వాత గట్టిగా నిలదొక్కుకున్న జాతీయపార్టీ అది. కాంగ్రెస్ గాంధీ, నెహ్రూ కుటుంబాల ఇమేజ్‌ను, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అనే ఒక ప్రచారాన్ని వాడుకుంటూ ఇంతకాలం మనుగడ సాగించింది. బీజేపీ మాత్రం హిందూత్వ సిద్ధాంతాలపై పునాదులు వేసుకుని నిలబడింది. జనతా, జనతాదళ్, జనసంఘ్, సోషలిస్ట్ వంటి జాతీయ పార్టీలు గట్టి పునాదిలేక కాలగర్భంలో కలిసిపోయాయి. వామపక్ష పార్టీలు మాత్రం అంతంతమాత్రంగా వూరేగుతున్నాయి. దేశంలో ఇప్పుడు జాతీయపార్టీలుగా బలంగా నిలదొక్కుకుని వుండేది కాంగ్రెస్, బీజేపీలే! కాంగ్రెస్ విఫలమైతే బీజేపీ, ఈ పార్టీ విఫలమైతే కాంగ్రెస్... ఇలా మారుతోంది వరుస.

యూపిఏ ప్రభుత్వ వైఫల్యం మూలంగా దేశంలో బీజేపీకి అనుకూల వాతావరణం పెరిగిందని పలు సర్వేలు సూచిస్తున్నాయి. 1998-2004ల మధ్య వాజ్‌పేయి ప్రధానిగా దేశంలో ఎన్డీఏ పాలన నడిచింది. ఆ సమయంలో దేశం అన్ని రంగాలలోను ఎంతో కొంత అభివృద్ధి సాధించింది. నాలుగు లైన్ల రహదారుల వంటి శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన జరిగింది. దేశ రక్షణ కోసం అతిపెద్ద ప్రయోగాలు జరిపారు. సాంకేతికరంగంలో పెనుమార్పులు తీసుకురావడం జరిగింది. అణు పరీక్షలు జరిపినప్పుడు ప్రపంచమంతా ఏకమై భారత్‌మీద ఆర్థిక ఆంక్షలు విధించినా స్వయంసమృద్ధి దిశగా దేశాన్ని ఆ క్లిష్ట సమయంలో ముందుకు నడిపిన ఘనత వాజ్‌పేయిదే! అయినా ఏం లాభం... 2004ఎన్నికలలో ఎన్డీఏ దారుణపరాజయాన్ని చవిచూసింది.

అయితే యూపిఏ 8ఏళ్ల పాలన చూసాక ప్రజలు ఈ ప్రభుత్వంకంటే కూడా ఎన్డీఏ ప్రభుత్వమే ఎన్నోరెట్లు నయమనుకుంటున్నారు. ఇలాంటి వాతావరణాన్ని అందిపుచ్చుకుని 2014 ఎన్నికలవైపు ఉత్సాహంగా అడుగులు వేయాల్సిన బీజేపీ పార్టీ మాత్రం అంతర్గత కలహాలతో సతమతమవుతుంది. పార్టీకి కర్నాటకలో మాజీ సీఎం యడ్యూరప్పతో తలనొప్పి... రాజస్థాన్‌లో వసుంధరరాజెతో చిక్కులు... గుజరాత్‌లో మోడీకి చాపక్రింద నీరులా అసమ్మతి... ఇటీవల జరిగిన ఆ పార్టీ జాతీయ కార్యవర్గసమావేశాలు ఆ పార్టీ అగ్రనేతల మధ్య విభేదాలకు వేదికగా నిలిచాయి. పార్టీ జాతీయకార్యవర్గంలో తన ప్రత్యర్థి సునీల్‌జోషికి స్థానం కల్పించారని అలిగి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ ఆ సమావేశాలకే రానని మొండికేయడంతో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కారీ దిగొచ్చి సునీల్ జోషిని కార్యవర్గం నుండి తప్పించారు. దీంతో నరేంద్ర మోడీ ఆ సమావేశానికి హాజరయ్యారు. అదే సమయంలో నితన్ గడ్కారీని రెండోసారి అధ్యక్షుడిగా చేసినందుకు పార్టీ అగ్రనేతలు అద్వానీ, సుష్మాస్వరాజ్‌లు అలిగి కార్యవర్గ సమావేశాలకే గైర్హాజరయ్యారు. అంతేగాక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్నాటక మాజీ సీఎం యడ్యూరప్ప ఈ సమావేశాలకు రావడంపై అద్వానీ మండిపడ్డాడు. రేపు ప్రధాని పీఠం విషయంలోనూ పార్టీ నేతలమధ్య విభేదాలు తలెత్తే అవకాశం లేకపోలేదు. దేశ ప్రధాని కావాలని అగ్రనేత అద్వానీ చిరకాలస్వప్నం. 2009 ఎన్నికలలో ఎన్డీఏ తరపున ప్రధాని అభ్యర్థిగా ఆయనే ప్రచారంలోకి వచ్చారు. అయితే యూపిఏ వరుసగా రెండోసారి గెలవడంతో అద్వానీ ఆశలు కరిగిపోయాయి. గుజరాత్‌లో నరేంద్రమోడీ హ్యాట్రిక్ కొట్టడం, అభివృద్ధి సాధకుడిగా గుజరాత్‌ను అగ్ర స్థానంలో నిలపడంతో అనూహ్యంగా ఆయన పేరు ప్రధాని రేస్‌లోకి వచ్చింది. ఈరోజు ప్రధానిరేస్‌లో వున్న రాహుల్, మన్మోహన్‌సింగ్, సోనియా, అద్వానీల కంటే నరేంద్ర మోడీ మొదటిస్థానంలో వున్నాడని, ఎన్డీఏ తరపున మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే బీజేపీకి సానుకూల ఫలితాలు వుంటాయని అనేక సర్వేలు సైతం వెల్లడిస్తున్నాయి. మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేస్తే, దేశవ్యాప్తంగా అధ్యక్ష తరహాలో మోడీ కేంద్రంగా ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. మరి ఈ వాతావరణాన్ని బీజేపీ ఎంతవరకు ఉపయోగించుకుంటుందో...?

## కమలోత్పాతం

ఎనిమిదేళ్ల యూపిఏ పాలన వైఫల్యాలు భారతీయ జనతాపార్టీకి కలిసిరానున్నాయి. మరో రెండేళ్లపాటు యూపిఏ పాలన ఇదే విధంగా అఘోరిస్తే... బీజేపీకి తిరుగుండదు. అయితే యూపిఏ పట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునే పరిస్థితుల్లో బీజేపీ లేకుండాపోయింది.




## అంకితభావంగల ఉద్యోగులను గౌరవించాలి

కావలిలో దొంగనోట్ల ముఠాను పట్టుకోవడంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన చాంద్‌బాషా గురించి మే 11వ తేదీ 'లాయర్' సంచికలో చదివాను. ఇలాంటి నిజాయితీపరులను, విధులపట్ల చిత్తశుద్ధి కలిగిన వారిని సమాజం గుర్తించి గౌరవించాలి. అధికారులు సమర్థవంతంగా పనిచేసినప్పుడు మన మిచ్చే గౌరవమే వారిని ఇంకా సమర్థవంతంగా ముందుకు నడిపిస్తుంది.

ఎన్.రామచంద్రరెడ్డి, చెన్నై.

## అందరూ దొంగలే

జగన్ ఒక్కడికే అక్రమాస్తులున్నట్లు మిగతా నాయకులంతా మాట్లాడుతుంటే విచిత్రంగా వుంది. చంద్రబాబు ఏ వ్యాపారం చేసి కోట్లు సంపాదించాడు? లగడపాటి రాజగోపాల్ అక్రమాలకు పాల్పడకుండానే వేలకోట్లు సంపాదించాడా? బొత్స సత్యనారాయణ అక్రమాలను రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. ఇప్పుడున్న మంత్రులు ఒక్కొక్కరు వందల కోట్లు సంపాదించారు. వీళ్లంతా సక్రమంగానే సంపాదించారా? ఏ నాయకుడు కూడా నిజాయితీగా సంపాదించింది కాదు. అందరూ దొంగలే!

డి.వాణి, నెల్లూరు.

## బొత్సను అరెస్ట్ చేయాలి!

నాడు వోక్స్‌వ్యాగన్ కుంభకోణంలోనూ, నేడు మద్యం మాఫియాలోనూ ప్రధానసూత్రధారి అయిన బొత్స సత్యనారాయణను ఎందుకు అరెస్ట్ చేయడంలేదు. మద్యం మాఫియాలో ఆయన పాత్ర బయటపడుతుందనే నిజాయితీగా పనిచేస్తున్న ఏసిబి అధికారులు శ్రీనివాసరెడ్డి, భూబతిబాబులను పక్కకు తప్పించారు. అసలు బొత్స సత్యనారాయణకి ఇంకొకరిని వేలుపెట్టి విమర్శించే నైతికహక్కు ఎక్కడిది.

ఎల్.నాగిరెడ్డి, కలిగిరి.

## ఐపిఎల్ రద్దుచేయాలి

క్రికెట్ క్రీడను నాశనం చేస్తున్న ఐపిఎల్‌ను రద్దుచేయాలి. ఐపిఎల్ మూలంగా క్రికెట్ క్రీడ వందలకోట్ల రూపాయలు ఆర్జించే ఒక వ్యాపారంగా మారిపోయింది. దేశవాళీ క్రికెట్‌పై అభిమానుల్లో ఆసక్తి తగ్గిపోతుంది.

జె.రాము, నెల్లూరు.

## 'అంతర్'జాతీయం

- కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపిఎల్-5 ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం చెన్నైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో షారూఖ్‌ఖాన్ సేన 5వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌ను చిత్తుచేసింది.
- ప్రైవేట్ రంగంలోనూ అవినీతి అరికట్టేందుకు బిల్లు తేవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. దీని కోసం ఇండియన్ పీనల్‌కోడ్ సవరణ బిల్లు-2011 ముసాయిదాను రూపొందించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అనుమతితో ఈ బిల్లును తీసుకురావాలనుకుంటున్నారు.
- నేపాల్‌లో మళ్లీ సంక్షోభం తలెత్తింది. ఆదివారం అర్థరాత్రి నేపాల్ రాజ్యాంగ అసెంబ్లీ రద్దయ్యింది. నిర్ణీత గడువులోగా రాజకీయపార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో రాజ్యాంగ అసెంబ్లీని రద్దుచేసారు.
- ప్రధాని మన్మోహన్‌సింగ్‌పైనే సామాజిక వేత్త అన్నాహజారే అవినీతి ఆరోపణలకు ఎక్కుపెట్టారు. ప్రధాని మన్మోహన్‌సింగ్, ఆర్థికశాఖ మంత్రి ప్రణబ్‌ముఖర్జీలతో సహా 13మంది కేబినెట్ మంత్రులు అవినీతిపరులేనని అన్నా బృందం ఆరోపించింది.
- త్రివిధ దళాల ఆర్థిక అధికారాలను 50కోట్ల నుండి 150కోట్లకు పెంచడానికి రక్షణశాఖ మంత్రి ఏ.కె.ఆంటోని అంగీకరించారు. సోమవారం ఢిల్లీలో జరిగిన త్రివిధ దళాధిపతుల సమావేశంలో ఆయన దాదాపు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.
- రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఈ నెల రెండోవారంలో నోటిఫికేషన్ వెలువడే అవకాశాలున్నాయి. రాష్ట్రపతి ఎన్నికకు సుమారు 11లక్షల ఓట్లతో ఎలక్ట్రోల్ కాలేజీ వుండగా, యూపిఏకు మెజార్టీ ఓట్లున్నాయి.
- నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను యూపిఏ నిర్లక్ష్యం చేస్తుందని బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ ధ్వజమెత్తారు. నదుల అనుసంధానం తప్పనిసరని, దీనిపై సత్వరచర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసినా మన్మోహన్‌సింగ్ సర్కార్ పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.
- అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న అన్నాహజారే టీంతో తాను తెగదెంపులు చేసుకుంటున్నట్లు మాజీ లోకాయుక్త జస్టిస్ సంతోష్ హెగ్డే ప్రకటించారు. ప్రధాని మన్మోహన్‌సింగ్‌పై అన్నా చేసిన ఆరోపణలవల్లే హెగ్డే వైదొలిగారని తెలుస్తుంది.
- ఐపిఎల్-5 విజేత కలకత్తా నైట్‌రైడర్స్ జట్టును మంగళవారం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఘనంగా సత్కరించారు. ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి వేలాదిమంది అభిమానులు హాజరయ్యారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- రాజకీయాల కోసం మాట్లాడొద్దు. - విజయమ్మకు బొత్స సూచన.
*వ్యాఖ్య :- మీ చేత చెప్పించుకునే స్థాయికి ఆమె దిగజారిందా?*

వార్త :- జగన్ ఆస్తులను పేదలకు పంచాలి. - విద్యార్థి ఐకాస డిమాండ్.
*వ్యాఖ్య :- ఒక్క జగనేంటి... ప్రతి రాజకీయ నాయకుడి ఆస్తి జాతీయం చేస్తే పోలా?*

వార్త :- మోపిదేవి ఇంటికి సీఎం వెళ్లడం తప్పు కాదు. - మంత్రి పార్థసారథి.
*వ్యాఖ్య :- అవును... మన మంత్రులు తీవ్రవాదుల ఇళ్లకు పోగాలేనిది మోపిదేవి ఇంటికెళితే ఏమవుతుంది.*

వార్త :- బీజేపీలోకి జయప్రద!
*వ్యాఖ్య :- ఆ పార్టీ బ్యాలెన్స్ వుందిగా!*

వార్త :- నీతికి, అవినీతికి మధ్య పోరాటమిది. - చిరంజీవి.
*వ్యాఖ్య :- ఇంతకూ మీది నీతా? అవినీతా?*

వార్త :- జగన్ అరెస్ట్‌పై బెట్టింగ్‌ల జోరు. - తూ.గో జిల్లాలో చోద్యం.
*వ్యాఖ్య :- ఇళ్లు కాలి ఒకడేడుస్తుంటే చుట్ట కాల్చుకోవడానికి నిప్పు దొరికిందని ఇంకొకడు సంతోషించినట్లుగా వుంది.*

వార్త :- ఉపకోటా చెల్లదు. - మైనార్టీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు.
*వ్యాఖ్య :- ఎలాగూ చెల్లదనే ఉపకోటా తెచ్చివుంటారు.*

వార్త :- ప్రస్తుతానికి డీజిల్ ధరల పెంపు లేదు. - కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి.
*వ్యాఖ్య :- వనిలో వని పెంచేస్తే... ఇంకోసారి బాధపడకుండా వుండేవాళ్లు కదా!*

వార్త :- తప్పుచేస్తే శిక్ష తప్పదు. - బాలకృష్ణ.
*వ్యాఖ్య :- తప్పదా? తప్పుతుందా? కరెక్ట్‌గా ఆలోచించండి.*

వార్త :- ఎన్టీఆర్ సీఎం అయ్యాకే తెలంగాణలో దోపిడీ. - కేసీఆర్.
*వ్యాఖ్య :- ఆ దోపిడీలో మీరూ భాగస్వామి కదా!*

వార్త :- అవినీతి ఆరోపణలు ఋజువుచేస్తే తప్పుకుంటా. - ప్రధాని
*వ్యాఖ్య :- భారతదేశంలో ఏ నాయకుడి మీద వచ్చిన ఆరోపణలన్నా ఋజువయ్యాయా?*

• ఇసుక

# పాట్లు తప్పేనా... సామాన్యుడు ఫ్లాటు కట్టేనా?

జిల్లాలో నిర్మాణరంగాన్ని అతలాకుతలం చేసి 'ఇసుక' విషయంలో కొంత వెసులుబాటు కలిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. నెలరోజులుగా ఇసుకలేక జిల్లా మొత్తంలో ప్రభుత్వ పనులేకాకుండా ప్రైవేటు నిర్మాణాలు భారీగా ఆగిపోయాయి. నిర్మాణరంగ ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని జిల్లాలోని పెన్నానది తీరంలో వున్న ముదివర్తి, మినగల్లు, కోటితీర్థం, పడమటి కంభంపాడు, పడమటిపాళెం, పల్లెపాడు రేవుల నుండి ఇసుక తెచ్చుకొనేందుకు అనుమతించాలని భూగర్భగనులశాఖ ప్రభుత్వానికి నివేదిక పంపటం జరిగింది.



ఈ ఆరు రేవుల నుండి ఇసుక తరలించుకొనేందుకు పర్యావరణశాఖ, రోడ్లు భవనాల శాఖ, నీటిపారుదలశాఖ, భూగర్భ జలవనరులశాఖ, పంచాయితీశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు అభ్యంతరాలు తెలపకుండా అనుమతించటం జరిగింది. వేలంపాటలు నిర్వహించేందుకు సిద్ధమైన భూగర్భగనులశాఖకు ఉపఎన్నికల కోడ్ అడ్డం వచ్చింది. దీంతో జూన్‌లో ఎన్నికలు పూర్తయి, కోడ్ అడ్డం తొలగిన తర్వాత వేలంపాటలు నిర్వహించే అవకాశం వుంది. ఈ సమయాన్ని ఇసుకమాఫియా చక్కగా వినియోగించుకోనున్నట్లు సమాచారం. రాజకీయనాయకులతో మంతనాలు జరుపుతున్నారు. ఆరురేవుల మీద గుత్తాధిపత్యం చేజిక్కించుకునేందుకుగాను, కొంతమంది ఇప్పటికే సిండికేట్లుగా మారినట్లు సమాచారం. మరలా జిల్లాలో సిండికేట్లచేతిలో ఇసుక పడిందంటే – సామాన్యులెవరూ ఇల్లు కట్టుకోగలిగే పరిస్థితి ఉండదు. జిల్లా ఉన్నతాధికారులు ఏమిచేస్తారో? చూడాలి. కేవలం రెవెన్యూనే చూస్తూ వేలంపాట పెంచేస్తారా? లేక సిండికేట్‌ల మాయాజాలానికి భ్రమసిపోయి సామాన్యుడికి గుప్పెడు ఇసుక కూడా కరువుచేస్తారో? వేచిచూడాలి.

# పని చేస్తా... అభివృద్ధిని చూపిస్తా!

– వంటేరు

గెలిస్తే జనాన్ని వదిలి, జనం సమస్యలను గాలికొదిలి సొంతపనుల కోసం పరారయ్యే వాళ్లను కాదు... మీముందే వుంటూ మీకు సమస్యవచ్చిందంటే క్షణాల్లో మీముందు వాలే నాయకులను ప్రజాప్రతినిధిగా ఎన్నుకోండని ప్రజలను కోరాడు నెల్లూరు లోక్‌సభ తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి.



ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న వంటేరు వేణుగోపాలరెడ్డి పక్కన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టి.రమేష్‌రెడ్డి, అనూరాధ తదితరులు

మే 27న ఆయన మర్రిపాడు, అనంతసాగరం మండలాలలోని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాలలోని ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ గెలిస్తే మీ ముఖం చూడని మేకపాటి రాజమోహన్‌రెడ్డిని ఇంకోసారి ఎన్నుకోవద్దని కోరారు. జగన్మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి మీద వున్న వ్యామోహంతో ఉపఎన్నికలొచ్చాయి. ప్రజలు మేకపాటి రాజమోహన్‌రెడ్డిని నమ్మి మూడుసార్లు లోక్‌సభకు పంపిస్తే ఆయన ఒక్కటంటే ఒక్కసారి కూడా ప్రజాసమస్యలపై మాట్లాడలేదు. ఒక్కటంటే ఒక్క అభివృద్ధిపని చేసిన పాపానపోలేదు. కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్‌లు రెండూ ప్రజలను దోచుకునే పార్టీలే. ఈ రెండు పార్టీలను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.



ప్రచారం నిర్వహిస్తున్న వంటేరు వేణుగోపాలరెడ్డి

ఈ సందర్భంగా మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లెలో పందమంది వైయస్సార్‌సిపి కార్యకర్తలు కర్రావుల శ్రీనివాసులు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆత్మకూరు ఇన్‌ఛార్జ్ గూటూరు కన్నబాబు, పార్టీ నాయకులు జి.మురళి, జనార్ధన్‌నాయుడు, గాలి లక్ష్మీనరసయ్యనాయుడు, సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

31 సంవత్సరాలుగా వారం.. వారం
అక్షరసమరాన్ని సాగిస్తూ
32వ వడిలో అడుగిడుతున్న

నెల్లూరీయుల ప్రియపత్రిక
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
శుభాకాంక్షలు.



ARUN GHATTAMANENI
THE BEST INTERIORS
Nellore. Cell: 94914 51115

● మార్కెట్లో మానవత్వం

# అంగట్లో అవయవాలు

*దోపిడీ జీవితంలో భాగమైపోయింది. ఎక్కడ అవకాశముంటే అక్కడే. మనతో పాటు నడుస్తూ మన ప్రక్కనే. దోచుకోవటమంటే ఒకప్పుడు శ్రీమంతుల ఇళ్లలో ధన, వస్తు, కనకాలను రాత్రిళ్ల ఎత్తుకుపోవటం. దోచుకోవటంను మరోరకంగా కూడా వ్యవహారికంలో ఉపయోగిస్తారు. 'శీలం' దోచుకోవటం.*

మరి ప్రభుత్వం శిస్తులు, పన్నులు, కరెంటు చార్జీలు, తదితరాలతో సామాన్యుల్ని దోచుకుంటున్నారనేది నిత్యం మనం వినేదే. వెట్టిచాకిరి రూపంలో కడుపునిండా తిండి కూడా పెట్టకుండా బాల్యాన్ని దోచుకుంటున్నారు. ఎర్రఅన్నలు దీన్ని శ్రమదోపిడీ అంటారు. కొన్ని అటవీసమీప పట్టణాలలో ఒక కిలో సారపప్పు అడవి నుంచి తెచ్చిస్తే, వస్తుమార్పిడి రూపంలో కిలో ఉప్పు ఇస్తుండటం కూడా ఈ జాబితాలోకే ఎక్కుతుంది. అమాయకులైన అమ్మాయిలను ఆకట్టుకొని వాళ్ళ శరీరాలతో వ్యాపారం చేయిస్తూ... మరో తరహాలో. శరీరాలను ఫణంగా పెట్టి వ్యాపారం చేస్తూ వుండటంపై రకరకాల విమర్శలున్నాయి. ఉత్పత్తి లేకుంటే వినియోగదారుడెక్కడ నుంచి వస్తాడని? అనాథ బిడ్డలపై బ్రతికేవాళ్ళకేమనాలి. మీరు కొంచం మంచి ఆలోచనతో ఒక అనాథబిడ్డను స్వంతం చేసుకోవాలంటే అదొక ప్రహసనం.




ఒకశాతం అనాథ బిడ్డలు మాత్రమే ఆదరణకు నోచుకుంటున్నారు. మిగిలిన వారంతా నిజంగా అనాథలే. వారి అనాదరణే సంస్థల నిర్వాహకులకు ఆదాయవనరు. ఇంత కష్టపడి ప్రభుత్వపరంగా అనాథబిడ్డను అక్కున చేర్చుకొనేందుకంటే, ఎక్కడైనా మారుమూల బిడ్డను అమ్ముతుంటే రహస్యంగా కొనుక్కోవటం మంచిదనే అంటారు. అయితే అది చట్టవిరుద్ధం కదా? చెడ్డను పోషించే చట్టం. ఒక బిడ్డను ఆదరిస్తామంటే చట్టం వ్యతిరేకమంటుంది. దారిలో వదలివేసే బిడ్డలను ఆ ప్రాంతంలో ఎవరైనా చేరదీసి సాక్కుంటామంటే చట్టం ఒప్పుకోదు. బిడ్డ చచ్చినా ఫర్వాలేదు. చట్టం ప్రకారమేచావాలి. ఇటీవల జనంలో కొంత జాగృతి వచ్చింది. కన్నుమూసిన తన వారి కళ్ళ దానం చేస్తున్నారు. కొన్ని సంస్థలు ఇందుకోసం ఏర్పడివున్నాయి. అయితే వారిలో అందరూ స్వార్థపరులంటే ఎవరూ ఊకొట్టకూడదు. నిజంగా సమాజసేవ చేయాలనుకొనే వారు కొంతశాతం వుంటారు. అయితే మిగిలినశాతం వారితోనే సమస్య. మానవాంగాలైన కళ్ళ వ్యాపారవస్తువుగా మారిపోతున్నాయి. "రక్తదానం ప్రాణదానంతో సమానం" అంటూ ప్రచారం సాగుతుంది. గతంలోకంటే ఇప్పుడు రక్తదానం చేయటంలో చాలా తతంగం ఉంది. అంతేకాదు 350మిల్లీలీటర్ల రక్తంను నాలుగుభాగాలుగా విభజించి, నలుగురికి ఉపయోగపడేట్లు చేస్తున్నారు. ఇందులో చేతివాటం చాలావుందట. ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ మీద కూడా ఈ మరక ఇటీవల కాలంలో పడింది.

నగరాలలోని 'పెద్దా'సుపత్రుల్లో మనిషి మరణించినా వెంటనే బంధువులకు తెలియజేయరనే అపప్రద ఉంది. కనీసం మరణించిన తర్వాత 24గంటల పాటు ఆ మృతదేహం హైటెక్ వైద్యసేవలను అందుకుంటుంది. ఆ విషయంలో ఆ పార్థివ శరీరం బంధువులకు అందజేసే హాస్పిటల్ బిల్‌లో నమోదై వుంటుంది. మరో ముఖ్య విషయం 'పెద్దా'సుపత్రుల్లో ఎప్పుడూ సహజంగా అనారోగ్యవంతులు రాత్రులందే చనిపోతుంటారు. ఇది చాలా నిజమైన సత్యం. సత్యసాయిబాబా అంతటి వ్యక్తినే ఆయనే ఏర్పాటుచేసిన సూపర్‌స్పెషాలిటీ 'పెద్దా'సుపత్రిలో ఆయన పార్థివశరీరాన్ని చాలారోజులు పరిరక్షిస్తూ బ్రతికున్నాడనే ప్రపంచ భక్తులకు తెలుపుతూ మబ్బులో పెట్టటం అందరికీ తెలిసిన నిజం. లోగుట్టు పెరుమాళ్లకెరుక.

వైద్య వృత్తి చేసేవాళ్లంతా "మానవసేవే మాధవసేవ" అనే సంస్కృతిని పాటించి చేయటంలేదు. వీరిలో చాలా కొద్దిశాతం మంది చేస్తున్న మానవదేహాంగాల వ్యాపారం మొత్తం వైద్యవృత్తికే కళంకం తెచ్చిపెట్టుంది. 1994 దేహాంగాల మార్పిడి చట్టం, చట్టంగా మాత్రమే పడి వుంది. బ్యాంకురుణాలు చెల్లించలేక రైతులు కిడ్నీలమ్ముకున్న కథనాలు మనం చదివినవే. గురువు ద్రోణాచార్యుడి గ్రామంగా ప్రసిద్ధిచెందిన "గుర్‌గావ్"లో కిడ్నీల కుంభకోణం భారీగా జరిగింది. కోటాను కోట్ల రూపాయలు ముట్టాయి. దక్షిణ భారతదేశంలోని చెన్నైలో కిడ్నీ వైద్య నిపుణుడు దాదాపు వెయ్యికిడ్నీలతో కోటానుకోట్ల రూపాయల వ్యాపారం చేశాడు. రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో వైద్యుడు, ఏజెంటు మీడియా కంటికి చిక్కారు. వెలుగులోకిరాని కిడ్నీల కుంభకోణాలకు లెక్కేలేదు. అంతర్జాతీయ విపణిలో భారతదేశపౌరుల అంగాంగాలు వాణిజ్యవస్తువులుగా మారిపోతున్నాయి. స్వదేశంలో ఎన్ని బ్రెయిన్‌డెడ్‌లలో మానవఅంగాలు స్వార్థపరులకు కోటానుకోట్లు సంపాదించిపెడుతున్నాయో? విధిలేక అంగాల నమ్ముకునే వారంతా ఉత్పత్తి సరుకులే. మధ్యతరగతి, పేదరికపు పౌరుల దేహాంగాలు అంగడిసరుకులైపోతున్నాయి. చట్టాలు చట్టుబండలౌతున్నాయి. లివర్, పాంక్రియాజ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కొరకు అదే వయసున్న వ్యక్తి ప్రమాదంలో అప్పుడే మరణించి వుండాలి. భారతదేశంలో లక్షలిస్తే ఏ వయసు వారు కావాలన్నా ప్రమాదం పాలవుతారు. దోపిడీదారులుగా రాజకీయవేత్తలు, పారిశ్రామికవేత్తలు, మధ్యంమాఫియాలు, ఐఎఎస్‌లు, ఇస్రో డైరెక్టరు-లాంటివారే కాకుండా అత్యున్నతమైన వైద్యసేవలో వున్నవారు కూడా ఉన్నారు. ఒక మనిషి ప్రాణం నిలిపేందుకు మరో మనిషి ప్రాణం నిలువునా తీసేందుకు సిద్ధపడుతున్న ఈ వర్గంను పట్టిపీడుస్తున్న రుగ్మత డబ్బు, డబ్బు, డబ్బు. సామాజిక కోణం నుంచి పరిశీలించి ఇటువంటి వారికి శిక్షవేయాల్సివస్తే 'ఉరి'చాలదు. భయంకరమైన శిక్షను కనుగొనాలి. ఇంతకంటే ఇలాంటి విషాధ విషయాలను గురించి ఏమి చెప్పుకుందాం???

# "క్యాప్"లో లోకూర్



'క్యాప్' బాలలతో జస్టిస్ లోకూర్

నెల్లూరు కొండాయపాళెంగేటు వద్ద వున్న బాలల సంరక్షణ కేంద్రం "క్యాప్"ను మే27న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మదన్‌బి లోకూర్ సందర్శించాడు. బోడిగాడి తోటలో వున్న పిల్లలకు మంచి భవిష్యత్ ఏర్పరిచేలా కృషిచేస్తున్న నెల్లూరు పోలీసు సిబ్బంది, ఎస్పీ రమణకుమార్‌లను ఆయన అభినందించారు. "క్యాప్"కు కావలసిన సహకారాన్ని అందిస్తామని భరోసా పలికారు. ఈ విద్యార్థుల గురించి ప్రజలకు తెలిపేలా మీడియా కృషిచేయాలని అన్నారు. తదుపరి విద్యార్థులు డప్పును వాయిస్తూ ఆలపించిన గీతాలను విని ఆనందం వ్యక్తపరిచారు.

ఎస్పీ రమణకుమార్, జేసి సౌరభ్‌గౌర్, సి.ఐ.డి అదనపు డి.జీ.పి రమణమూర్తి, గుంటూరురేంజ్ ఐ.జి హరీష్‌కుమార్‌గుప్తా, జిల్లాజడ్జి శ్రీరామమూర్తి, అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, ఎల్.టి.చంద్రశేఖర్ ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# మోటార్‌బైక్‌ల దొంగ అరెస్ట్



మోటార్‌బైక్‌లతో దొంగ శివరాత్రి శేఖర్

నెల్లూరులోని వివిధ ప్రాంతాలలో మోటారుబైక్‌లను దొంగిలించిన శివరాత్రి శేఖర్‌ను మే 27న గొలగమూడి క్రాస్‌రోడ్డు సెంటర్‌లో 5వ నగర పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్ట్‌చేశారు. సి.సి.ఎస్ క్రైం సి.ఐ పి.వీరాంజనేయరెడ్డి నేతృత్వంలో క్రైం ఎస్.ఐ.జగత్‌సింగ్, 5వ పట్టణ ఎస్.ఐ వెంకటేశ్వరరాజు, ఎ.ఎస్.ఐ ఎన్.సుధాకర్, కానిస్టేబుల్స్ కె.గిరిధరరావు, ఎ.శిఖామణి, వై.వెంకటేశ్వర్లు, పెంచలయ్యలు అతన్ని చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు. అతన్నుంచి రూ.3,50,000/- విలువ చేసే 8బైకులను స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు బి.వి.నగర్‌కు చెందిన శివరాత్రి శేఖర్ పాత నేరస్తుడేనని, ఇతనిపై జిల్లా అంతటా కేసులున్నాయని, తప్పించుకు తిరుగుతున్నాడని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్, ఈ బైక్‌ల దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డులు ప్రకటించారు.

పత్రికా రంగంలో తనదంటూ ఒక కీర్తిని, తనకంటూ ఒక ఖ్యాతిని సంపాదించుకుని
నిజాల నిప్పుకణికగా, పాఠకుల చేతి కరదీపికగా వర్ధిల్లుతున్న

లాయర్
జాతీయ తెలుగు వారపత్రిక

32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా
నా హృదయపూర్వక శుభాకాంక్షలు.





సన్నపురెడ్డి పెంచలరెడ్డి
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

PDF Compressor Free Version



• జగన్ పార్టీలో

# కొత్త పాతల కలయిక

బలనిరూపణకు వేదిక



కాంగ్రెస్‌కు శాశ్వతఓట్లుంటాయి. తెలుగుదేశంపార్టీకి కొంత ఓటుబ్యాంకు వుంది. మరి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కొత్తది. ఆ పార్టీకి కొత్తగా ఓటుబ్యాంకు ఏర్పడింది. ఆల్‌రెడీ ఆ పార్టీకి ఓట్లున్నాయి. కాకపోతే అవి ఎన్ని ఓట్లో ఒక ఎలక్షన్ జరిగితేగాని తెలియదు. ఇటీవలే కోవూరు అసెంబ్లీకి ఉపఎన్నికలు జరిగాయి. కాబట్టి అక్కడ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు ఎంతుందో తేలిపోయింది. ఆ ఓటుబ్యాంకు నిలుస్తుందా? లేక తరుగుతుందా? ఇంకా మెరుగుపడుతుందా? అనేది రేపటి ఎన్నికలలో తేలుతుంది.

ప్రజలలో జగన్ అంటే ఇమేజ్ వుంది. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఓట్లున్నాయి. అయితే ఆ ఓట్లను బూత్‌ల వరకు తీసుకెళ్లి వేయించుకోవడంలో నియోజకవర్గ స్థాయి నాయకులదే కీలకపాత్ర.

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో అనుభవజ్ఞులైన పాతనాయకులున్నారు. అలాగే కొత్తనాయకులూ వున్నారు. వచ్చే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరఫున ఆయా అసెంబ్లీల టిక్కెట్లను ఆశిస్తున్న వాళ్లున్నారు. వీరి పనితనానికి రేపు ఎన్నికల ఫలితాలు పరీక్షగా నిలవనున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులకు పడే ఓట్లు జగన్‌ను చూసి వేసేవే! కాని స్థానికంగా నాయకులు వాటిని ఎంతవరకు సొమ్ము చేసుకుంటారనేది ప్రశ్న?

నెల్లూరు లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్‌కు అధికారిక, అనధికార ఇన్‌ఛార్జ్ నాయకులున్నారు. వీళ్లంతా 2014ఎన్నికలలో టిక్కెట్లు ఆశిస్తున్న వారే!

నెల్లూరు రూరల్ నుండి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీలో మంచివర్కర్. తానుచేసిన మహాపాదయాత్రతో జగన్ వద్ద మంచి గుర్తింపు తెచ్చుకోవడమేకాక రూరల్ టిక్కెట్‌ను సైతం తనకు ఖాయం చేసుకున్నాడని తెలుస్తుంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆనం వివేకానందరెడ్డి 3వేల ఓట్ల తేడాతో నెగ్గాడు. ఇప్పుడు రూరల్ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్‌కు మెజార్టీ తీసుకురావడంలో కోటంరెడ్డి ఎంతవరకు సఫలమవుతాడో చూడాలి.

నెల్లూరు నగరం ఇన్‌ఛార్జ్ లెవల్లో పి.అనిల్‌కుమార్‌యాదవ్, నగర కన్వీనర్‌గా ఆనం వెంకటరమణారెడ్డి వున్నారు. మైనార్టీ నాయకుడుగా స్టార్ అజీజ్ టిక్కెట్ రేసులో వుండి పాకులాడుతున్నాడు. కాకపోతే అనిల్‌కే సీటు ఖాయమని టాక్! గత ఎన్నికలలో 96ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోవడం తెలిసిందే! ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ బాధ్యతలు చూస్తున్న అనిల్ నగరంలో ఎంత మెజార్టీ తెప్పించగలడో చూడాలి.

కోవూరులో మొన్న అంత జగన్ గాల్లోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 23వేల చిల్లర ఓట్లతో గెలిచాడు. ఈ మెజార్టీ పట్ల వైయస్సార్ కాంగ్రెస్ శ్రేణులు సంతృప్తిగా లేవు. ఈ లోక్‌సభ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థికి మొన్నటికంటే మెజార్టీ తగ్గితే ప్రసన్నకే ప్రమాదం.

కావలికి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రతాప్‌కు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు ఇవ్వడం వల్ల అంతకు ముందు పార్టీలో వున్న కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయాడు. ప్రతాప్‌రెడ్డి 2009లో రాజకీయాలలో దిగాడు. కావలి పరిధిలో పార్టీకి అనుభవజ్ఞులైన నాయకులు లేరు. జగన్ ఇమేజ్‌ను ఎంతవరకు సద్వినియోగం చేసుకుని ఏ స్థాయిలో మెజార్టీగా మలచగలడో?

ఉదయగిరిలో పరిస్థితి వేరు. లోక్‌సభతో పాటు ఈ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి మేకపాటి సోదరులు భారీమెజార్టీ కోసమే ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ ఇమేజ్ ప్రజల్లో ఎంతగా వుందో, సిటింగ్ ఎమ్మెల్యేగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పట్ల అంత వ్యతిరేకత వుంది. కాబట్టి గెలవడమే గొప్ప విషయమంటున్నారు.

ఆత్మకూరులో మాజీఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలు కొత్తగా పార్టీలో చేరారు. జగన్ హవాతో పాటు నియోజకవర్గంలో వారికంటూ సొంత బలముంది. ఇక్కడ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్‌కు మెజార్టీ తెస్తే కొమ్మి, బొమ్మిరెడ్డిలకు పార్టీలో తగిన ప్రాధాన్యతవుంటుందని చెప్పడంలో సందేహం లేదు.

వైయస్సార్ కాంగ్రెస్‌కు ఒక్క కోవూరులో తప్ప మిగిలిన నియోజకవర్గాలలో తొలిఎన్నికలు కావడంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, నాయకుల సత్తాకు అవి సవాల్‌గా మారనున్నాయి. జగన్ అరెస్టుతో వచ్చే సింపతి అన్ని చోట్లా ఇప్పుడు పెద్ద ప్లస్‌గా మారనుంది.

## నర్రవాడలో బ్రహ్మోత్సవాలు



జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న నర్రవాడలో జూన్ 10 నుంచి 14 వరకు శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు ప్రతి యేటా తరలివస్తారు. వారికి సౌకర్యాల కల్పన తదితర ఏర్పాట్లుకోసం గత నెల 26న కావలి ఆర్డీఓ సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మహిళలకు తాత్కాలిక స్నానపుగదులు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ, త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడడం తదితర అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఆలయానికి దుకాణాలు కొంచెం దూరంలో వుండేలా చర్యలు తీసుకోవాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ రవీంద్రరెడ్డి, డిఎల్‌పిఓ పఠాన్ బాదుషాఖాన్, ఉదయగిరి ఆలయాధికారి కల్యాణ్‌రాజు, తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడిఓ కోటయ్య, ఎస్సై బాబీ, వైద్యాధికారి పాల్‌జాన్సన్ పాల్గొన్నారు.

• చేసేదే చెబుతూ... చెప్పిందే చేస్తూ...

## ఆరోపణలకు దూరంగా...

# ప్రజలకు దగ్గరగా టీఎస్సార్ ప్రచారం



వాడివేడి విమర్శలు... ఒకరిపై ఒకరు ఆరోపణాస్త్రాలు... మరీ ముదిరితే తిట్లదండకం... ఇంకా ముదిరి పాకానపడితే ఒకరి వ్యక్తిగత విషయంలోకి ఒకరు తొంగి చూడడం... ఇదీ నేటి రాజకీయాల పరిస్థితి. నిద్రలేచి పేపరు చూస్తే రాజకీయనాయకులు ఒకరు మీద ఒకరు ఆరోపణలు చేసుకోవడం... ఏ టీవీ ఛానెల్ పెట్టినా ఆయా పార్టీల నాయకులు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం... నువ్వు యదవ అంటే... నువ్వే యదవ అనే సంస్కృతి బాగా పెరిగింది.

ఇలాంటి సంస్కృతి వ్యాపించిన కాలంలో కూడా నిబద్ధతతో కూడిన రాజకీయాలు చేస్తూ అందరి మన్ననలందుకుంటున్నారు నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి. జిల్లాలో ఎన్నికల ప్రచారం మొదలైనప్పటి నుండి చూస్తున్నాం... మూడు ప్రధానపార్టీల వాళ్లు ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. తెలుగుదేశం వాళ్లు అటు వైయస్సార్ కాంగ్రెస్, ఇటు కాంగ్రెస్ నాయకుల మీద విమర్శలు చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు అటు కాంగ్రెస్, ఇటు తెలుగుదేశం... రెండుపార్టీల మీద ముమ్మర దాడి చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షపార్టీల మీద విరుచుకు పడుతుండడమే కాదు, వై.యస్.రాజశేఖరరెడ్డి, జగన్‌ల మీద సైతం విమర్శలు చేస్తున్నారు.

కాని సుబ్బరామిరెడ్డి ఇన్నిరోజుల ప్రచారంలో ఎక్కడా విమర్శల జోలికి పోవడం లేదు. ప్రత్యర్థులు తనను విమర్శిస్తున్నా ఎక్కడా వారిని పల్లెత్తుమాట అనడం లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు జగన్ మీద విమర్శలు గుప్పిస్తున్నా సుబ్బరామిరెడ్డి మాత్రం వై.యస్. మీద గాని, జగన్ మీద గాని విమర్శలు చేయలేదు. అసలు తన ప్రచారంలో ఆయన తాను ఏం చేస్తానో, ఏం చేయగలనో చెప్పుకుంటున్నాడే గాని ఇంకొకరిని వేలెత్తి చూపడం లేదు. ఇలాంటి సంస్కారవంతమైన రాజకీయాలతోనే వ్యవస్థ బాగుపడుతుందని అందరి ఉద్దేశం.

## మంచితనం మూర్తీభవించిన

# సుబ్బరాముడు

### - అక్కినేని



జీవితంలో ప్రతివ్యక్తిని ఎంతోమందితో పరిచయాలవుతుంటాయి. వాటిలో కొన్ని పరిచయాలు మాత్రమే కడదాకా సాగుతుంటాయి. నాకు అలాంటి పరిచయమే తిక్కవరపు సుబ్బరామిరెడ్డితో వుంది. మా స్నేహం చిరకాలం వర్ధిల్లుతుందంటారు దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు. ఒక వ్యక్తిని గురించి చాలామంది చాలారకాలుగా అభివర్ణిస్తుంటారు. తన దృష్టిలో సుబ్బరామిరెడ్డి అంటే ఏంటనేది అక్కినేని 'లాయర్'తో చెప్పుకొచ్చారు. మంచితనం, మానవత్వం కలబోసిన వ్యక్తిత్వం సుబ్బరామిరెడ్డిది. తన కోసం తాను బ్రతకడం కాదు, పదిమందికోసం బ్రతికాలనే సిద్ధాంతం సుబ్బరామిరెడ్డి జీవితంలోనే కనిపిస్తుంది. ప్రతిక్షణం ఆయనలో పదిమందితో కలిసినడవాలని, పదిమందికీ తోడ్పడాలనే ఆలోచనే కనిపిస్తుంది. నాకు తెలిసి సుబ్బరామిరెడ్డి పెద్ద కోటీశ్వరుడు. కాని ఆయన డబ్బుకు ఏరోజూ అంతగా ప్రాధాన్యతనిచ్చినట్లు కనిపించదు. నా చేతిలోవున్న పదిరూపాయలతో నలుగురికి ఉపయోగం లేనప్పుడు ఎంత డబ్బున్నా వృథాయేకదా అని అనుకుంటుంటాడు. ముఖ్యంగా కళారంగానికి, కళాకారులకు ఆయన ఇస్తున్న ప్రోత్సాహం వెలకట్టలేనిది. కళాకారులను ప్రోత్సహించడమే కాదు, తాను సైతం కళారంగ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. ఎంపీగా, పారిశ్రామికవేత్తగా క్షణం తీరికలేకుండా గడిపే ఆయన కళారంగం కోసం తన అమూల్యమైన కాలాన్నే కాదు, సొంత ధనాన్ని సైతం ఆయన వెచ్చిస్తుండడం అభినందనీయం. ఇలాంటి వ్యక్తులు అరుదుగా కనిపిస్తుంటారు. ప్రజాప్రతినిధులుగా సైతం ప్రజల మన్ననలందుకున్న గొప్ప నాయకుడు సుబ్బరామిరెడ్డి. ఇలాంటి నాయకులు ప్రజాసేవకులుగా వుంటే అవినీతి, అక్రమాలకు తావుండదంటారు అక్కినేని!

నెల్లూరు కబుర్లు

## ప్రచారానికి విజయమ్మ



వై.యస్.జగన్ అరెస్టుతో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ప్రచార బాధ్యతను దివంగతనేత వై.యస్. సతీమణి వై.యస్.విజయమ్మ స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆమె శ్రీకాకుళం జిల్లా నుండి ప్రచారం మొదలుపెట్టారు. ఈ ఉపఎన్నికలలో కీలకంగావున్న నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీలలో ఎన్నికల ప్రచారానికిగాను ఆమె ఈ నెల 7, 8తేదీలలో నెల్లూరుకు వచ్చే అవకాశాలున్నాయి. జగన్ అరెస్ట్ కాకపోయి వుంటే ఈ నెల మొదటి వారంలోనే జిల్లాలో జగన్ ప్రచారం వుండేది. మొన్న కోవూరు ఉపఎన్నికలలో సైతం జగన్ 10రోజులకు పైగా ప్రచారం నిర్వహించడం తెలిసిందే! జగన్ మాదిరిగా విజయమ్మ తిరిగే అవకాశం లేకపోవడంతో జిల్లాలో పరిమితంగా బహిరంగ సభలు ఏర్పాటు చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.

## పొదుపు మహిళల నిరసన

మధ్యాహ్నా భోజన పథకం నుండి తమను తొలగించడాన్ని నిరసిస్తూ పొదుపు మహిళలు మంగళవారం నగరంలో రోడ్డుపైనే వంటావార్పు పెట్టి వినూత్నరీతిలో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళాసంఘం నాయకురాలు రెహానాబేగం మాట్లాడుతూ ఒక్కరూపాయి జీతం లేకుండా 9 నెలల పాటు మధ్యాహ్నా భోజనపథకాన్ని నడిపించిన పొదుపు మహిళలను కాదని మధ్యాహ్నాభోజన కార్యక్రమాన్ని ఇస్కాన్ వారికి అప్పగించడం భావ్యం కాదన్నారు. 2002లో మధ్యాహ్నాభోజన పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి సౌకర్యాలు లేకపోయినా మహిళాసంఘాలు మధ్యాహ్నాభోజన కార్యక్రమాన్ని పదేళ్లపాటూ విజయవంతంగా నిర్వహించాయన్నారు.

## కాలధర్మం
## చిల్లకూరు రమణారెడ్డి



మినగల్లు గ్రామ మాజీ సర్పంచి, గుండ్లపాళెం సహకార పరపతి సంఘం మాజీ ఛైర్మెన్ చిల్లకూరు రమణారెడ్డి. తన 88వ యేట కన్నుమూశారు. బుధవారం (మే 30) తెల్లవారుజామున నెల్లూరు బాలాజీనగర్‌లోని ఆయన స్వగృహంలో రమణారెడ్డి తుదిశ్వాస విడిచారు. రమణారెడ్డి కుమారుడు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖ మాజీ అధికారిగా నెల్లూరీయులకు సుపరిచితుడే. రమణారెడ్డి మినగల్లు సర్పంచ్‌గా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. సహకార పరపతి సంఘం ఛైర్మెన్‌గా రైతు సోదరుల అవసరాలను తీర్చడంతో పాటు వారికి కావలసిన ఋణసదు పాయాలను కల్పించడంలో తన సహాయసహకారాలను పూర్తిగా అందించడమే కాకుండా ఈ సంఘానికి సొంత భవనాన్ని ఏర్పాటుచేయడంలో కూడా ఆయన సఫలమయ్యారు.

చెన్నైలోని ప్రముఖ వైద్యనిపుణులు, అటు తమిళపౌరులను ఇటు తెలుగు సోదరులని తన వైద్యసేవల ద్వారా మెప్పిస్తున్న డా॥సి.యం.కె.రెడ్డికి రమణారెడ్డి స్వయానా సోదరుడు. వీరు మొత్తం 7మంది అన్నదమ్ములుకాగా రమణారెడ్డి అగ్రజుడు.

రమణారెడ్డి మృతితో శోకసముద్రంలో వున్న చిల్లకూరు కుటుంబసభ్యులకు 'లాయర్' ప్రగాఢసానుభూతిని తెలుపుతోంది.


నీతికి నిర్భీతికి ప్రతీక
నిష్పాక్షిక సమాచార వేదిక
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
31వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



డా॥ సునీల్ కుమార్‌రెడ్డి అట్ల
B.D.S; (MYS) FAGE (MAN)
DENTISTRY IN EXCELLENCE
అశ్విని మల్టీస్పెషాలిటీ దంత వైద్యశాల
రామలింగాపురం మెయిన్‌రోడ్ ( ఆఫీస ప్రక్కన ) నెల్లూరు.
ఫోన్: 0861 - 2321352, క్లినిక్: 0861 - 2321353.


● ఆడపడుచుగా అడుగుతున్నా...

# సుబ్బరాముడిని గెలిపించండి!

\- 'కళాభినేత్రి' వాణిశ్రీ



మన ఊరికొచ్చాను... మీ మధ్యకొచ్చాను... మీ ఇంటి ఆడపడుచుగా అడుగుతున్నాను... మంచి వ్యక్తి మనసున్నవ్యక్తి టి.సుబ్బరామిరెడ్డిని గెలిపించండి. ఆయన సేవలను ఉపయోగించుకోండని సినీనటి కళాభినేత్రి వాణిశ్రీ కోరారు. మంగళవారం ఆమె నెల్లూరురూరల్ మండలంలోని కాకుపల్లి, మాదరాజుగూడూరు, వడ్డిపాలెం, పల్లెపాలెం, పెనుబర్తి గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డిని గెలిపించాలని కోరుతూ రోడ్‌షోలు నిర్వహించారు. ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ రాజకీయనాయకురాలిగా, సినీనటిగా మీ ముందుకు రాలేదని, మీ ఊరి ఆడపడుచుగా, మీ ఇంటి బిడ్డగా మీ ముందుకొచ్చానన్నారు. సుబ్బరామిరెడ్డి మాటలమనిషి కాదు, చేతల మనిషి, చెప్పింది చేసిచూపించడం ఆయన నైజం. ఎన్నికలప్పుడు రావడం, ఏదో వాగ్దానాలు చేసిపోవడం సుబ్బరామిరెడ్డికి తెలియని విద్య. ఆయనకు తెలిసిందల్లా ప్రజాసమస్యలు తెలుసుకోవడం, వాటిని పరిష్కరించడమే నన్నారు. కొడుకులొచ్చినా, వారి అమ్మలొచ్చి కన్నీళ్లు కార్చినా నమ్మవద్దని వాణిశ్రీ కోరారు. రాజకీయాలలో నీతి, నిజాయితీ విలువలు వుండాలంటే సుబ్బరామిరెడ్డి లాంటి వారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.



నెల్లూరు గ్రామీణఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ చేస్తాడని నమ్మి ప్రజలు ఓట్లేస్తే మూడేళ్లుగా ప్రజల ముఖమే చూడని ఎంపీగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతారన్నారు. సిబిఐ ఛార్జిషీటులో వై.యస్. పేరు చేర్చబట్టే తాను రాజీనామా చేసానని మేకపాటి అంటున్నాడని, కాని వాస్తవంగా జగన్‌తో వున్న వేలకోట్ల వ్యాపార లావాదేవీల కోసమే ఆయన రాజీనామా చేసి ఉపఎన్నికలకు కారకుడయ్యాడన్నారు. తమ అధికారాన్ని అడ్డంపెట్టుకుని కోట్ల రూపాయలు ఆర్జించే ఇలాంటి నాయకులను ఓడించాలని వివేకా పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎటువంటి పనైనా సాధించుకురాగల సుబ్బరామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుని నెల్లూరుజిల్లాను అభివృద్ధిపథంలో నడిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, బాబూరావు, శేషారెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రచారరథంపై టీఎస్సార్ గెలుపును కోరుతూ వాణిశ్రీ



టీఎస్సార్ విజయం కోసం ప్రార్థనచేసి తిరిగివస్తున్న కళాభినేత్రి

## విచారణ వద్దనటం జగన్‌కే చెల్లింది

\- ఏఐసిసి కార్యదర్శి పొంగులేటి

ఆరోపణలు వచ్చినపుడు కోర్టులో తన వాదనను వినిపించి న్యాయపరంగా ఆరోపణలను కడిగివేసుకోవాలేకానీ, అసలు తనమీద విచారణే జరపవద్దంటూ కోర్టుకెక్కటం నీతి బాహ్యమైన చర్యగా అభివర్ణించారు ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి. కాంగ్రెస్‌పార్టీ ప్రచారంలో పాల్గొనేందుకు నెల్లూరు వచ్చిన ఆయన జగన్ అరెస్ట్ అనంతరం మే27న నెల్లూరు ఇందిరాభవన్‌లో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జగన్‌కు నిజాయితీ వుంటే కోర్టులోనే నిరూపించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కుర్చీ కోసం రాష్ట్రంలో హైడ్రామా ఎందుకు జరిపాడని ప్రశ్నించారు. భావోద్వేగాలు చోటుచేసుకున్నపుడు ఓదార్పు అవసరమేనంటూ, ఓదార్పు సంవత్సరాలపాటు చేయటం ఒక్క జగన్‌కే చెల్లిందని వ్యాఖ్యానించారు. ఓదార్పు పేరుతో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్ధి పొందాలనుకోవటం కుట్రగా ఆయన పేర్కొన్నారు. శాంతిమంత్రాన్ని పటిస్తూనే, బంద్‌లో ఇబ్రహీంపట్నం వద్ద బస్సును బద్ధలుకొట్టి ఒక డ్రైవరు మృతికి కారణమయ్యారని, జగన్ వర్గీయులపైనిప్పులు చెరిగారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మెన్ బాలసుధాకర్, చేవూరి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అవినీతి అక్రమాలపై అంకుశంగా
నెల్లూరీయులను వారం.. వారం అలరిస్తున్న
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
31వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



మేకల నరేంద్ర
మాజీ కార్పొరేటర్, నెల్లూరు.



# కిలో రూపాయి గమ్మత్తు

బియ్యం ధర ఆకాశానికి నిచ్చెన వేసుకొని ఎక్కిపోతూ వుంది. తెల్లకార్డులపై కిలో రూపాయి వంతున ఇచ్చే బియ్యంను అందరూ వాడుకోవటంలేదు. కార్డుకు కొన్ని చోట్ల 30కిలోలు కూడా ఇస్తున్నారు. ఆ బియ్యంను 8నుండి 10 రూపాయలకు కొనుగోలు చేసి ధరగల బియ్యంలో వీటిని కొంతశాతం కలుపుకొని బియ్యంధర తగ్గించుకుందామనుకునే కుటుంబాలవారూ వున్నారు. రేషన్ బియ్యం టోకుగా కొనుగోలు చేసే నల్లవారున్నారు. వీరికి కిలో 3 నుంచి 5రూపాయలకు క్వింటాళ్ల వంతున దొరుకుతాయి. వీరు ఆ లోడ్‌ను రైస్ మిల్లులకు తరలించి డబుల్ పాలీష్‌పెట్టి, మామూలు బియ్యంలో కల్తీచేసి 25 కిలోల బస్తాల్లో నింపి పబ్లిక్‌కు, పబ్లిక్‌గా అమ్ముతున్నారు.

ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన వుండే వారి కోసం కోటానుకోట్ల రూపాయలు సబ్సిడీ భరాయించి పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం చాలా మందికి లక్షలు సంపాదించి పెడుతుంది. ఇది రాజకీయనాయకుల నుంచి కార్డుదారులవరకూ పదుల నుంచి వేలు, లక్షల రూపాయలను ఆర్జించేందుకు మార్గంగా ఉంది. ప్రభుత్వ పథకం ద్వారా ఒక రూపాయి ఎంత లాభాన్ని నల్లబజారులో అందిస్తుందో చూద్దాం.

కార్డుదారుడు ఒక రూపాయి కిలో బియ్యం కొంటే 9రూపాయలు ఆదాయం వస్తుంది. అంటే 30రూపాయలుపెట్టి బియ్యంకొంటే 270రూపాయలు ఆదాయం. ఒక వృద్ధాప్యఫించన్ కంటే 70రూపాయలు అధికం.

ఒక రూపాయి బియ్యాన్ని టోకుగా 5రూపాయలకు కొనుగోలు చేసే వ్యాపారి ద్వారా రేషన్‌షాప్ వారికి, సంబంధిత అధికారులకు కలిసి 4రూపాయలు కిలోకి ఆదాయం. అంటే 100కిలోలకు 400రూపాయలు ఆదాయం. వీరు క్వింటాళ్లలో కొని తిరిగి పబ్లిక్‌కు అమ్మేటప్పుడు 50శాతం కల్తీచేస్తే 100కిలోలకు 50కిలోల కల్తీ. 5 రూపాయలు కిలోబియ్యం 500 రూపాయలకు కొని, వీటికి పాలీష్ పెట్టించి, బ్రాండెడ్‌బస్తాల్లో 25కిలోల క్రింద అమ్మితే. కిలో 33రూపాయలు లెక్కన 100 కిలోలకు (నాలుగుబస్తాలకు) 50 కిలోల రేషన్‌బియ్యం కలపటం. 33రూపాయలు. ఖర్చులన్నీపోగా 3300 రూపాయల్లో సగం 1650రూపాయలు ఆదాయం. ఇది కేవలం రేషన్‌బియ్యం కల్తీ ద్వారా వచ్చే ఆదాయం మాత్రమే. ఇక కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎవ్వరూ నష్టానికి అమ్ముకోరు. మొత్తంమీద వందకిలోల బియ్యంను నాలుగు 25 కిలోల బస్తాలుగా చేసి ప్రజలకు బహిరంగ మార్కెట్‌లో అమ్మితే మధ్య దలారుగా కనీసంలో కనీసం అంటే 1400 రూపాయలు మిగులుతాయన్న మాట. అంటే వ్యాపారపరంగా చెప్పాలంటే పైసాకు పైసా ఆదాయం. గణాంకపరంగా చెప్పాలంటే నూరుశాతం లాభం. మరి ప్రభుత్వం కిలో రూపాయి మీద ఇచ్చే సబ్సిడీ ఎవడి జేబులోంచి ఇస్తుంది. కేంద్ర నిధులు, రాష్ట్రనిధులు అని రాజకీయనాయకులు సొల్లుకబుర్లు చెపుతుంటారు. కేంద్రానికి, రాష్ట్రానికి అందే నిధులు ప్రజల వీపులు బాది గుంజి కట్టించుకునే పన్నులన్న మాట. మన పన్నులతో సబ్సిడీ ఇచ్చి, పేదప్రజల కోసం కిలో రూపాయి బియ్యం పథకం పెట్టి, ఆఖరుకు అదే ప్రజలకు 33 రూపాయలకు కిలోబియ్యం అమ్ముతున్నారంటే. ప్రజలెంత ఎర్రిపప్పలో అర్థం కాలేదా? రైతు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న హడావిడి అంతా ఇంతా కాదు. నెల్లూరుజిల్లాలో అధికారుల పుణ్యమా అని ఈ సంవత్సరం మొదట్లో రైతుకు కొంత గిట్టుబాటు ధరైతే వచ్చింది. దళారులకు ధాన్యం ద్వారా ఆదాయం రాకపోయినా ఇతర జిల్లాలపై పడి ధాన్యాన్ని దోచుకున్నారు. అన్నిచోట్లా అధికారులు ఒకేరకంగా ఉండరు కదా?

మొత్తంమీద రైతు ఉత్పత్తి, పన్నులు, విద్యుత్‌బాదుడు అన్నీ ప్రజలమీదే. తిరిగి బియ్యం 33రూపాయలకు కొనుగోలుచేసి తినాల్సిన దౌర్భాగ్యం కూడా ప్రజలదే. మధ్య దళారులు, అధికారులు, రాజకీయనాయకులు, చట్టాలు చేసేవారికి మాత్రం ఇదిగో పైన చెప్పుకున్నామే ఆ నిష్పత్తిలో ఆదాయం.

రైతు పండించుకున్న ధాన్యాన్ని ఇన్ని ముప్పుతిప్పలుపెట్టి కొనుగోలు చేసి, తిరిగి 33రూపాయలు కిలో బియ్యం అదే రైతు లేదా ప్రజ కొనుగోలు చేసుకొని తినే దౌర్భాగ్యం మన దేశంలోనేనా?... హతవిధి... ఏమిటీ దుస్థితి!

• ఉదయగిరిలో...

# ఎవరి ధీమా వారిదే!



జగన్ ఇమేజ్‌తో ఒకరు



కులబలంతో మరొకరు




సొంత పలుకుబడితో ఇంకొకరు

*రాష్ట్రంలో 18 అసెంబ్లీస్థానాలకు ఉపఎన్నికలు జరుగుతున్నా మన జిల్లాలోని ఉదయగిరి ప్రత్యేకప్రాధాన్యతను సంతరించుకుంది. ఎందుకంటే ఇక్కడి ప్రజల నాడి ఒక పట్టాన అందదు. గాలివాటాన్ని బట్టి ఇక్కడ ఫలితాలు వుండవు. ఎన్టీఆర్ ప్రభంజనం బలంగా పనిచేసిన 1983, 1985ఎన్నికలలోనే ఇక్కడ తెలుగుదేశం అభ్యర్థులు ఓడిపోయారు. ప్రభంజనాలు, ఇమేజ్‌లు పనిచేయవనడానికి ఈ రెండు ఎన్నికలే ఉదాహరణ.*

ఇప్పుడు రాష్ట్రమంతటా నెలకొన్న జగన్ ఇమేజ్, ప్రజాప్రభంజనం ఇక్కడ పనిచేస్తుందా లేదా అన్నది కోట్ల రూపాయల ప్రశ్న! వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పూర్తిగా జగన్ ఇమేజ్‌నే నమ్ముకుని వున్నాడు. వాస్తవంగా ఎమ్మెల్యేగా చంద్రశేఖర్‌రెడ్డి పట్ల ప్రజలలో కొంత వ్యతిరేకత వుంది. ఆయనను వ్యతిరేకిస్తున్న నాయకులు ఆయన వెంట పోకుండా కాంగ్రెస్‌లోనే వుండిపోయారు. అయితే అదే సమయంలో జనం మేకపాటిని చూడడం లేదు. కేవలం జగన్‌నే చూస్తున్నారు. ఉదయగిరి పల్లెల్లో ఈ వాతావరణం స్పష్టంగా కనిపిస్తుంది. జగన్ పట్ల ప్రజల్లో వున్న అభిమానమే తనను గెలిపిస్తుందనేది మేకపాటి ధీమా!

తెలుగుదేశం అభ్యర్థి బొల్లినేని రామారావు తొలిసారిగా పోటీచేస్తున్నాడు. నియోజకవర్గంలో బలంగా వున్న తన (కమ్మ) సామాజికవర్గం తనకు కొండంత అండగా నిలుస్తుందన్న నమ్మకంతో వున్నాడు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా మేకపాటి పట్ల వున్న వ్యతిరేకత కూడా తనకు కలిసొస్తుందని ఆయన నమ్మకం. ఆర్థికంగా కూడా మేకపాటిని ఢీకొంటున్నాడు. పార్టీకి పటిష్టమైన కేడర్ వుంది. కాబట్టే సుడి తిరిగితే గెలుస్తాననే నమ్మకం ఆయనది.

కాంగ్రెస్‌ది ఇక్కడ విచిత్రపరిస్థితి. నిన్నటివరకు తెలుగుదేశంలో వున్న నాయకుడు ఇక్కడ ఇప్పుడు అభ్యర్థి. కాంగ్రెస్ కేడర్ చాలావరకు మేకపాటి సోదరులతో వెళ్లిపోయింది. మిగిలిన కాంగ్రెసోళ్లకు ఇక కంభం విజయరామిరెడ్డి నాయకుడు. కంభం తెలుగుదేశంలో నుండి కాంగ్రెస్‌కు వచ్చినా ఆయన వెంట తెలుగుదేశం కేడర్ పెద్దగా రాలేదు. ఆయన పోటీలోకి దిగాక తన పరిచయాలతో స్థానిక నాయకులను కొంతవరకు ప్రభావితం చేస్తున్నాడు. తన వ్యక్తిగత సంబంధాలను వాడుకుంటున్నాడు. పాత నాయకుడు... ఉదయగిరిలో మంచి సంబంధాలు వుండడం... గత రెండు ఎన్నికల్లో వరుసగా ఓడిపోయి వుండడం వంటివి తనకు సానుకూలంగా మారుతాయని కంభం ఆశ! చూద్దాం ఎవరి ధీమా నెగ్గుతుందో!

PDF Compressor Free Version



# 'దేశం'పాలనలోనే మైనార్టీల అభివృద్ధి



అవినీతి కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల *అసలు నైజాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా అవగాహన* చేసుకున్నారన్నారు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు. మే 30వ తేదీ కావలిలో పార్టీ అభ్యర్థుల ప్రచారం చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయగిరి తెలుగుదేశంపార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొల్లినేని రామారావు నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. కావలికి ఎప్పుడు వచ్చినా ప్రజలు తనకు బ్రహ్మారథం పడుతున్నారని, రాత్రి బహిరంగసభకు తరలివచ్చిన విశేష జనవాహిని తెలుగుదేశంపార్టీ విజయాన్ని సూచిస్తుందన్నారు.

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే మైనార్టీలకు పూర్తిస్థాయిలో రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలు అవినీతితో గొంతు దాకా కూరుకుపోయిన పార్టీలని నిర్ధారణైపోయిందని ఆయన విమర్శించారు. వైయస్ రాజశేఖరరెడ్డి పాలనలో జరిగిన అవినీతి కుంభకోణాల భాగోతం కాంగ్రెస్ పాలనలోనే బట్టబయలైందని, అవినీతి కుంభకోణాల్లో ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులు కూరుకొనిపోయి, జైళ్లకు వెళుతుంటే నిస్సిగ్గుగా ముఖ్యమంత్రి ఒక్కొక్క కార్యకర్త పది ఓట్లు వెయ్యాలని ఎన్నికలల్లో అక్రమాలు చేయమని పిలుపునివ్వటం ప్రజలు బాగా అర్థం చేసుకున్నారన్నారు.

మాఫియా డాన్‌లుగా మారిన మంత్రులతో కొలువు కొనసాగిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి చరమగీతం ఆలపించేందుకు ప్రజలు పూర్తిగా సన్నిద్ధులైవున్నారని ఆయన అన్నారు.

**కుమారుడు ఆర్థిక నేరాలు చేసి జైలుకువెళితే, కడుపుకోత కోస్తున్నారంటూ వైయస్ విజయమ్మ తగదునమ్మా అంటూ ప్రచారం చేయటం విచారకరమన్నారు.**

ఉదయగిరి శాసనసభాస్థానానికి బొల్లినేని రామారావును, నెల్లూరు పార్లమెంటు స్థానానికి వంటేరు వేణుగోపాలరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

- ఆస్ట్రేలియాలో జి.వి.కె.

# పర్యావరణ అనుమతులు ఓ.కె.

- ప్రాథమిక పెట్టుబడులే 55వేల కోట్లు



*ప్రతి నెల్లూరీయుడు గర్వపడేస్థాయికి ఎదిగిన జి.వి.కె.రెడ్డి మరో సంచలనానికి నాంది పలికారు. ఆస్ట్రేలియా నుండి బొగ్గును ఎగుమతి చేసే అతిపెద్ద ఒప్పందానికి శ్రీకారం చుట్టి* ***తొలిదశలో 55,000కోట్ల రూపాయల పెట్టుబడితో పనులు ప్రారంభించడానికి రంగం సిద్ధంచేశారు. ఈ ప్రాజెక్టుకోసం ఆస్ట్రేలియా ప్రభుత్వం నుండి పర్యావరణ అనుమతులు సైతం లభించడంతో ఇక పనులు మొదలుపెట్టడమే తరువాయి.***

అల్ఫాకోల్ అండ్ రైల్ ప్రాజెక్టుగా అవతరించిన జివికె "హాన్‌కాక్ కోల్"లో 79శాతం వాటాలను కొనుగోలుచేసింది. ప్రపంచ ధనికమహిళగా ప్రసిద్ధిగాంచిన గీనారైన్‌హార్ట్ ఈ సంస్థలో 21శాతం వాటాని కలిగివుంది. గత ఏడాది జివికె ఇంట జరిగిన శుభకార్యాలకు ఆమె ప్రత్యేక విమానంలో వచ్చి హాజరయ్యారు. జివికె కుటుంబంతో గీనారైన్‌హార్ట్‌కు ఆత్మీయ సంబంధాలు వున్నాయి.

హాన్‌కాక్ నుండి బొగ్గును తరలించడానికి జివికె సొంతంగా 445కిలోమీటర్ల రైల్వేలైనును, తమ కోసమే ప్రత్యేకంగా ఓ ఓడరేవును నిర్మించుకోవలసి వుంది. ఇప్పటి వరకు ఆస్ట్రేలియాలో ఇతర దేశస్థులు చేసుకున్న వ్యాపార ఒప్పందాలలో ఇది అతిపెద్దదని విశ్లేషకులు చెప్తున్నారు. అటు ఆస్ట్రేలియాకీ ఇటు భారత దేశానికి ఈ ఒప్పందం అత్యంత ప్రతిష్మాత్మకమైనదని, ఇంతటి ఘన కార్యాన్ని సాధించడం జి.వి.కెకే సాధ్యమని వారు అభిప్రాయపడుతున్నారు.

సంస్థకు పర్యావరణ అనుమతులు లభించిన సందర్భాన్ని పురస్కరించుకుని సంస్థ వైస్‌ఛైర్మెన్ జి.వి.సంజయ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న 6నెలలకాలంలో పనులు మొదలుపెట్టనున్నామన్నారు. తొలి విడతగా 55వేలకోట్లను పెట్టుబడిగా పెట్టి 4000మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్న ఈ ప్రాజెక్టు మూడు దశాబ్దాల పాటు ఉత్పత్తిని అందిస్తుందని చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించడానికి అతిముఖ్యమైన కీలకమైన పర్యావరణ అనుమతి లభించడం చాలా సంతోషంగా వుందన్నారు.

ఇప్పటికే నెల్లూరుకీర్తిని పతాకస్థాయిలో ఎగరవేస్తున్న జివికె సంస్థకు ఈ ప్రాజెక్ట్ ఆ సంస్థ ప్రస్థానంలోనే అత్యంత ప్రతిష్మాత్మకమైనదికావడం విశేషం. ధన్యజీవి జివికె. పుణ్యభూమి నెల్లూరు.




# చంచల్‌గూడ... చర్లపల్లి హౌస్‌ఫుల్

"నో వేకన్సీ". ఈ బోర్డులు ఒకప్పుడే కాదు ఇప్పుడు కూడా అనేక పేరుమోసిన పరిశ్రమలు వాటి కార్యాలయాల గేట్లకు వేళాడుతూ కనిపిస్తాయి. ఉద్యోగవేటలో కంపెనీల చుట్టూ తిరిగే నిరుద్యోగులను నిరుత్సాహపరచే ఈ బోర్డులు వారి పాలిట శాపాలుగా వుండేవి. కానీ ఇదే పరిస్థితి ఇప్పుడు చెంచల్‌గూడ, చర్లపల్లి జైళ్లలో కనిపించేట్లుంది. భారతదేశ చరిత్రలో ఇంతమంది పారిశ్రామికవేత్తలు, అధికారులూ, రాజకీయ నేతలూ జైలుకు వెళ్లిన రికార్డు మన రాష్ట్రం సాధిస్తుందేమోననిపిస్తుంది.

ఎమ్మార్, బ్రాహ్మణి, ఓయంసి, ఇలా అనేక కేసుల్లో ఇప్పటికే బి.పి.ఆచార్య, శ్రీలక్ష్మిలు జైల్లో వుండగా వీళ్లకు తోడుగా గాలి జనార్ధన్‌రెడ్డి, కోనేరు ప్రసాద్, నిమ్మగడ్డ ప్రసాద్, బ్రహ్మానందరెడ్డి, సునీల్‌రెడ్డిలు ఊచలు లెక్కబెడుతున్నారు. ఈ వరసలో ఇంకా చాలామంది అధికారులూ, నేతలూ పారిశ్రామికవేత్తలూ క్యూ కట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాన్‌పిక్ భూముల కేటాయింపులో మంత్రి మోపిదేవి వెంకటరమణ జైలుకు పోగా, అక్రమాస్తులకు సంబంధించి సిబిఐ నమోదుచేసిన కేసులో వై.యస్.ఆర్.కాంగ్రెస్ అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డి కూడా రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడా జైల్లోనే ఉండడం తెలిసిందే!

సత్యం రామలింగరాజు, విజయసాయిరెడ్డి వంటివారు బెయిలుపై ప్రస్తుతం బయటే వున్నా ఏ నిముషమైనా మళ్లీ జైలుకు వెళ్లే అవకాశం లేకపోలేదు. కానీ ఇక్కడ విఐపి ఖైదీలకు చోటులేదు. ప్రతివారు తమను ఏ క్యాటగిరి సెల్లుకు తరలించవలసిందిగా విజ్ఞప్తులు చేస్తుండడంతో ఈ జైల్లో విఐపీలకు "నోవేకన్సీ" బోర్డు దర్శనమిచ్చే పరిస్థితి కనబడుతోంది.

## కావేరి బాలచంద్రారెడ్డి మరో హౌసింగ్‌కాలని

# "కావేరి గ్రీన్ పార్క్"



1995లోనే అంటే దాదాపు 17సంవత్సరాల క్రితమే నెల్లూరు పొదలకూరురోడ్డులో 20ఎకరాల విస్తీర్ణంలో 100ఇండిపెంటెంట్ గృహాలతో "కావేరినగర్"ని స్థాపించి, మధ్య తరగతి కుటుంబీకుల గృహావసరాలను తీర్చడంలో విజయం సాధించిన కావేరి బాలచంద్రారెడ్డి తమ కె.బి.ఆర్.కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో 17సంవత్సరాల తరువాత మళ్ళీ నిర్మాణరంగంలో ప్రవేశించాడు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గొలగమూడిరోడ్డులో 20ఎకరాల స్థలంలో 200 ఇండిపెంటెంట్ ఇళ్లను నిర్మించడానికి శ్రీకారం చుట్టాడు. మొదటి గృహనిర్మాణ ప్రాజెక్టులో వంద కుటుంబాల అపార నమ్మకాన్ని మూటకట్టుకొని వారి నమ్మకమే తన పెట్టుబడిగా నగరంలో అనేక లేఅవుట్లకు రూపకల్పనచేసి విజయపథంలో పయనిస్తూ మళ్ళీ చాలారోజుల తరువాత ఇళ్ల నిర్మాణం వైపు దృష్టిసారించారు.

వూహించని స్థాయిలో నెల్లూరు నగరం విస్తరించి సామాన్యుడికి సొంత ఇల్లు కలగానే మిగిలిందని, అందుకోసమే అందరికీ అందుబాటులో అద్భుతమైన ఇంటికి అతితక్కువ ధరకు అందించడానికి "కావేరిగ్రీన్‌పార్క్"ను రూపొందించానని "లాయర్"కి చెప్పారు.

"కావేరి" అంటే ప్రజల నమ్మకానికి ప్రతిరూపమని వారి నమ్మకం వమ్ముకాకుండా 6నెలలలో సొంత ఇంటి కలను నిజంచేసి ఇస్తామని చెప్పారు. ఇప్పటికే తమ కావేరి నగర్‌లో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించామని 33.33 అంకణముల స్థలంలో 10అంకణముల కట్టుబడితో రెండు బెడ్‌రూమ్‌ల ఇండిపెండెంట్ ఇంటిని కేవలం 17లక్షల రూపాయలకు అందించడమే కాకుండా 22.22 అంకణముల స్థలంలో ఇదే ఇంటిని కేవలం 13 లక్షలకే నిర్మించి ఇస్తామని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో నెల్లూరు పరిసర ప్రాంతాలలో స్థలం కొనుక్కోవాలన్నా 20 లక్షలకు తక్కువలేదు. ఈ తరుణంలో కేవలం 17లక్షలకి ఇంటితో సహా ఇస్తానంటున్నాడు బాలచంద్రారెడ్డి, అంతే కాకుండా 20సంవత్సరాల పాటు 11% వడ్డీతో రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తానంటున్నాడీ భవన నిర్మాత. ఇంకెందుకు ఆలస్యం సొంత ఇంటికోసం కలలు కంటున్న వారంతా కె.బి.ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కి డయల్ చేయండి మరి....!



PDF Compressor Free Version



# అభివృద్ధిని గెలిపించండి... అవినీతిని ఓడించండి

**- రేణుకాచౌదరి**



అవినీతి శక్తులకు రాజకీయాలలో స్థానం లేకుండా చేసినప్పుడే అన్ని చోట్ల అభివృద్ధి సాధ్యమవుతుందని పార్లమెంటు సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టీ.సుబ్బరామిరెడ్డికి మద్దతుగా ఆమె బుధవారం నెల్లూరులో దాదాపు మూడు గంటలపాటు రోడ్‌షో నిర్వహించారు. మొదట రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం రంగనాయకులపేట నుండి మొదలైన రోడ్‌షో సంతపేట, ములుమూడి బస్టాండ్, చిన్న బజారు, పెద్దబజారు, మూలాపేట, అలంకార్‌సెంటర్, ట్రైకన్‌రోడ్డు సెంటర్ల మీదుగా జెండావీధి వరకు సాగింది. అన్ని ప్రాంతాల్లో అడుగడుగునా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్లపై పూలు చల్లి వారికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి రేణుకాచౌదరి మాట్లాడుతూ రాజకీయాల నుండి అవినీతిశక్తులను తరిమికొట్టాలంటే అభివృద్ధి సాధకులు సుబ్బరామిరెడ్డిలాంటి వారిని గెలిపించుకోవాలన్నారు. నీతికి నిజాయితీకి నిదర్శనంగా నిలిచే సుబ్బరామిరెడ్డి వంటి వారిని గెలిపించుకున్నప్పుడే రాజకీయ విలువలు పెరుగుతాయన్నారు. సుబ్బరామిరెడ్డి నాయకత్వ సమర్థతమీద ఎంతో నమ్మకంతోనే సోనియాగాంధీ ఆయనను నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టారని, సోనియాగాంధీ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. సుబ్బరామిరెడ్డికి ఎంతో గొప్ప చరిత్రవుంది. రాజకీయాలలో మలినమంటని వ్యక్తి ఆయన. రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని అక్రమ ఆస్తులు కూడబెట్టుకునే మనిషి కాదు. తన ఆస్తులనే ప్రజల కోసం ఖర్చుచేసే స్వభావమున్న నాయకుడాయన. ఆయనను గెలిపించడం ద్వారా నెల్లూరు అభివృద్ధికి బాటలు వేయాలని ఆమె కోరారు.

తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు అబద్ధమని, కాంగ్రెస్ ఒక్కటే నిజమని, ఆరు దశాబ్దాలకాలంలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపించింది కాంగ్రెస్‌పార్టీయేనన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ చేపట్టినవేనని, ఇకముందు కూడా నిరంతరాయంగా ఆ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.

ఈ రోడ్‌షోలో ఆమె వెంట నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టీ.సుబ్బరామిరెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోకు హాజరైన జనం



ప్రసంగిస్తున్న రేణుకాచౌదరి

# మీ ఆశీస్సులుంటే... సమృద్ధిగా అభివృద్ధి

**టీ.సుబ్బరామిరెడ్డి**

ప్రజల ఆశీస్సులు అండగా వుంటే నెల్లూరుజిల్లా అభివృద్ధి కోసం ఎంతవరకైనా పోరాడుతానని నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టీ.సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 31వ తేదీ గురువారం నెల్లూరు రూరల్ మండలంలోని కనుపర్తిపాడు గ్రామం నుండి టీ.సుబ్బరామిరెడ్డి రోడ్‌షో మొదలైంది. కనుపర్తిపాడు ప్రజలు, వృద్ధులు, యువకులు, మహిళలు పెద్దసంఖ్యలో విచ్చేసి సుబ్బరామిరెడ్డికి నీరాజనం పలికారు. కనుపర్తిపాడు నుండి మొదలైన రోడ్‌షో కల్లూరుపల్లి, బుజబుజ నెల్లూరు, చంద్రబాబునగర్, కొత్తూరు, సౌతమోపూరు, ములుమూడి, ఎల్లంటి గ్రామాల మీదుగా సాగింది. ప్రతి గ్రామంలోనూ సుబ్బరామిరెడ్డి రోడ్‌షోకు విశేషస్పందన కనిపించింది. ప్రతి గ్రామంలోనూ మహిళలు మంగళహారతులతో సుబ్బరామిరెడ్డికి స్వాగతం పలికారు. ప్రజలు తమతమ గ్రామాలలో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సౌతమోపూరులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నాళ్లగానో మాతృభూమి నెల్లూరుజిల్లా ప్రజల సేవచేసుకునేందుకు ఎదురు చూస్తున్నానని, ఆ అవకాశం ఈరోజు వచ్చిందన్నారు. సోనియాగాంధీ పిలిచి నెల్లూరు లోక్‌సభకు మీరే పోటీచేయాలని చెప్పగానే చెప్పలేనంత సంతోషం వేసిందని, నిత్యం భగవంతుడిని నమ్మే నాకు ఆ భగవంతుడు ఈ రూపంలో మీకు సేవచేసుకునే భాగ్యం కల్పించాడన్నారు. రాజకీయనేతగా, పారిశ్రామికవేత్తగా, కళాసంస్థల ప్రోత్సాహకుడిగా నేను ఎన్ని విజయాలు సాధించినా, జన్మభూమికి సేవచేసుకుంటున్నాననే ఆత్మసంతృప్తి ముందు దిగదుడుపేనన్నారు. మీ కోసం వేనొచ్చాను... మీ అభిమానాన్ని చూస్తుంటే నా మనసు పరవశించిపోతుంది. ఎన్నేళ్లపాటు సేవచేస్తే మీ ఋణం తీర్చుకోగలనన్నారు. అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఆరు దశాబ్దాల స్వతంత్ర భారత ప్రగతే అందుకు సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సోనియాగాంధీ మార్గదర్శకత్వం, మన్మోహన్‌సింగ్ నాయకత్వం ఈ దేశాన్ని అభివృద్ధిపథంలో పయనింపజేస్తున్నాయన్నారు. ప్రజలు ఒకసారి టీటీసీ గెలిపిస్తే వందేళ్లు గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.



కనుపర్తిపాడులో టీఎస్సార్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



టీఎస్సార్, ఆనం విజయకుమార్‌రెడ్డిలను అభినందిస్తున్న కార్యకర్తలు

ఈ రోడ్‌షో ప్రారంభకార్యక్రమంలో రాజమండ్రి ఎం.పి. ఉండవల్లి అరుణ్‌కుమార్, రాజ్యసభసభ్యురాలు రేణుకాచౌదరిలు కూడా పాల్గొనగా చివరివరకు ఆయన వెంట నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎట్టెట్టా...?

అబ్బా...ఏం ఎండలు రెడ్డా, వన్నోకెళ్తే మద్దేనానికి పావం పుమూరు మంటుంది. ఏ యాడాదికాయాడాది ఎండలు పెరిగిపోతుండయ్యా... కారణం ఎందంటావ్...?

ఏం లేదురా పెరుగుతున్న జనాభాతో పాటు కాలుష్యం కూడా పెరిగిపోతుంది. పర్యావరణాన్ని కాపాడేది చెట్లు ఇప్పుడు మన వూరు నుండి నగరందాకా అంత భవనాలు కట్టేస్తున్నారు చెట్లు కొట్టేస్తున్నారు, జనంతోపాటు మోటారుబళ్లు పెరిగిపోతున్నాయి దీంతో కాలుష్యం ఎక్కువై వేడి కూడా అంతకంత పెరుగుతోంది.

నిజమేలే రెడ్డా... మొన్న మొన్నటి దాకా మా ఇళ్ళు వూరి బయట వుండేది ఇప్పుడు వూరు మద్దెలోకి వచ్చాయి. ఈరకంగా చూస్తే నువ్వు చెప్పేది కరక్టే. పావం ఈ ఎండల్లో ఇజయమ్మ ఆమె కూతురు పెచారానికికొస్తారంట... ఎంత కట్ట మొచ్చిందో ఆయమ్మకి.

సరేలేరా...ఇంతకీ మీవాళ్ళు వోటెవరికేస్తారో...? పిల్లోళ్ళుకాడి నుండి ముసలోళ్ళుదాకా అందరూ ఒకటే మాట రెడ్డా... గాలి ఎటుంటే అందరం అటుపోయేవాళ్లమే.

అదేందిరా...మనకి రాష్ట్రంలో కేంద్రంలో రెండు చోట్లా కాంగ్రెస్ ప్రభుత్వం వుంది, మరో రెండేళ్ళదాకా ఈ ప్రభుత్వాలే వుంటాయి. ఇప్పుడు ఏ అభివృద్ధి జరగాలన్నా మనకి ఎలాంటి నిధులు సమకూరాలన్నా అధికారపార్టీని గెలిపించుకుంటేనే సాధ్యం. మనమందరం అనుకుంటున్నట్లు ఆరోగ్యశ్రీ పథకం అమలు కావాలన్నా పావలావడ్డీకి రుణాలు రావాలన్నా, ముసల్ళోకి పెన్షన్లు అందాలన్నా, పిలకాయలకి ఫీజులు కట్టాలన్నా రైతులకు రాయితీలియ్యాలన్నా, 108, 104లను నడపాలన్నా అన్నిటికీ డబ్బుకావాలి డబ్బుకావాలంటే అధికారం కావాలి మరి అధికారం కావాలంటే అధికార పార్టీ వాళ్ళని గెలిపించాలి కదా...! అయిన మీ వాళ్ళలో చాలా మంది మొన్నటి దాకా "చేతి"కో, సైకిల్‌కో అండగా వున్న వాళ్లే కదా...?

నిజమే రెడ్డా...ఇప్పుడు రెండు చేతులా కట్టపడ్డా కడుపు నిండడం లేదని కొంతమంది, ఈ ఎండల్లో సైకిల్ తొక్కలేమని మరి కొంతమంది అంటుండారు, ఫ్యాను లేందే ఎవ్వరికీ నిదరపట్టడం లేదంట...!

ఎట్టెట్టా...!

# కాంగ్రెస్ సేవలో పోలీసులు

కాకాణి



పోలీసులు పోలీసుల్లాగా కాకుండా కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని వైయస్సార్సీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం నెల్లూరులోని వైయస్సార్సీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరెస్ట్ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని పోలీసులు దాడులు చేయడం దారుణమన్నారు. అధికారపార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ పోలీసులు చీకటిరోజులను గుర్తుకు తెచ్చారు. జగన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా బంద్ చేస్తున్న నాయకులను కార్యకర్తలను అరెస్ట్‌చేసి బైండోవర్ కేసులు పెట్టడం దారుణవిషయం. ఆదివారం సాయంత్రం శాంతియుతంగా ర్యాలీ చేయబోయిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్‌లను రాజన్నభవన్ వద్ద అరెస్ట్ చేయాల్సిన అవసరమేంటి? పోలీసులు ఎంత కర్కశంగా వ్యవహరించినా ప్రజలు మాతో సహకరించారు. ప్రజలే స్వచ్ఛంధంగా బంద్ పాటించారు. రేపు 12వ తేదీ కూడా ప్రజలు ఇంతే శాంతియుతంగా ఓటింగ్‌లో పాల్గొని వైయస్సార్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించనున్నారని కాకాణి అన్నారు. జగన్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం చూసి రాష్ట్ర ప్రజలంతా ఉడికిపోతున్నారని, ఆ వేడిలో కాంగ్రెస్ బూడిద కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్సీ నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి.అనిల్ కుమార్‌యాదవ్, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, ఖాజావలి, సి.హెచ్. బాలచిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి గిరిజన విద్యార్థులకు శిక్షణ

గడచిన మూడుసంవత్సరాల కాలంలో ఎక్కడైనా పాఠశాలలో 10వ తరగతి చదివి ఉత్తీర్ణులుకాని జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు 2013 మార్చిలో జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాల్గొని పాస్ అయ్యేందుకు ఉచితశిక్షణ ఇస్తున్నామని నెల్లూరు ఐటిడిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణతో పాటు నైపుణ్యాన్ని పెంచుకొనేందుకు శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శిక్షణాకాలంలో విద్యార్థినీవిద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో గిరిజన కుటుంబాలలో పదవతరగతి ఉత్తీర్ణతకాని విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

విద్యార్థిలేదా విద్యార్థిని పేరు, తల్లి లేదా తండ్రి పూర్తి చిరునామా, ఫోన్‌నెంబరు, పదవతరగతి చదివిన పాఠశాల పేరు, గ్రామము, పదవతరగతి ఫెయిల్ అయిన సంవత్సరం, ఫెయిల్ అయిన సబ్జెక్టులు దరఖాస్తు రూపంలో వివరాలు తెలుపుతూ, విద్యార్థి సంతకము మరియు తల్లి లేదా తండ్రి సంతకంతో ప్రాజెక్టు ఆఫీసర్, ఐటిడిఏ, నెల్లూరు వారి కార్యాలయానికి పంపాల్సిందిగా ఆయన కోరారు.

# నామినేషన్లు తిరస్కరణ

నెల్లూరు పార్లమెంటు నుండి తెలుగుదేశం డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బీద రవిచంద్ర నామినేషన్‌కు బీ-ఫారం జత చేయకపోవడంతో ఆయన నామినేషన్ తిరస్కరించారు. అలాగే సీపీఎం డమ్మీ అభ్యర్థి మాదాల వెంకటేశ్వరరావు నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే పీరం సుందరరామిరెడ్డి, అరవ పూర్ణప్రకాష్, రావులకొల్లు మాలకొండయ్య, గోచిపాతల తిరుపతయ్యల నామినేషన్‌లను సరైన వివరాలు లేకపోవడంతో తిరస్కరించారు.

ఉదయగిరి అసెంబ్లీలో 19మంది నామినేషన్లు వేయగా 5 నామినేషన్లను తిరస్కరించారు. కంభం అనసూయమ్మ, కె.ఐయ్యన్న, ఎ.బాలగురవారెడ్డి, వి.వి.సుబ్బారెడ్డి, జి.వెంకయ్యల నామినేషన్లు తిరస్కరించారు.

# ఆర్థికనేరస్తుడ్ని అరెస్ట్‌చేస్తే... రాష్ట్రబందా?

- టిడీపీనేతలు



ఆర్థికనేరం, అవినీతి, అక్రమార్జన కేసులో జగన్‌ను అరెస్టుచేస్తే స్టేట్‌బంద్ పాటించాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించాడు టిడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి. 27వ తేదీ నెల్లూరు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. జగన్మోహన్‌రెడ్డి నిర్వాకం వల్ల దాదాపు వందమంది జైలుపాలవ్వాల్సి వస్తుందని సోమిరెడ్డి అన్నారు. ఆయన చేసిన ఆర్థిక నేరంలో వీరంతా శలభాలన్నాడు.

హైద్రాబాద్ మాజీమేయర్ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగన్ అరెస్టు ప్రకటించిన తర్వాత ఆయన అమ్మగారు వైయస్ విజయలక్ష్మి కుటుంబసమేతంగా రోడ్డుమీద కూర్చోవటం సరైన పద్ధతికాదన్నారు. రంగారెడ్డిజిల్లాలో 45వేల కోట్ల రూపాయల భూదందాను జగన్ నిర్వహించాడని, ఇది హవాలా కుంభకోణంకన్నా పెద్ద కుంభకోణమని ఆయన పేర్కొన్నారు.

టిడీపీ రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ, వైయస్ విజయమ్మ స్థాయికి తగ్గట్టు వ్యవహరించటంలేదని, కన్నీరుకారుస్తూ జనజీవనాన్ని అస్థిరపరుస్తుందని వ్యాఖ్యానించారు.

అరెస్టు చేసిన తర్వాత జగన్‌ను స్వాతంత్ర్యసమరయోధుడిగా అభివర్ణించటం వైయస్సార్సీ నేతలకే చెల్లిందన్నారు గూడూరు శాసనసభ్యుడు బల్లి దుర్గాప్రసాద్‌రావు. జగన్ ఎప్పుడెప్పుడు అరెస్టు అవుతాడా? ఆయన అరెస్టుతో సానుభూతి ఓట్లు ఎట్లా సంపాదించాలా? అనే ఆలోచనతో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎదురుచూస్తుండినాడని ఘాటుగా విమర్శించారు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి. ఇలా ఎదురుచూడటం అవివేకమని, జగన్ అరెస్టు పట్ల ప్రజలు స్పందించటంలేదని ఆయన అన్నారు.

సమావేశంలో వీరితోపాటు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్ర, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కిలారి వెంకటస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై సమరం ఆగదు

- చంద్రబాబు నాయుడు



అవినీతికి వ్యతిరేకంగా ఎత్తిన కత్తిని దించేది లేదని మాజీముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. మంగళవారం ఆయన నెల్లూరు లోక్‌సభ తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డికి మద్దతుగా అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి మండలాలలో విస్తృతంగా పర్యటించారు. చంద్రబాబు పర్యటనకు ప్రజలనుండి అనూహ్యస్పందన లభించింది. అల్లూరులోని రామకృష్ణా జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అవినీతిశక్తుల కబంధహస్తాల నుండి కాపాడేందుకు శక్తివంచన లేకుండా పోరాడుతానన్నారు. ప్రజలకు నీతివంతమైన పాలన అందించేది ఒక్క తెలుగుదేశంపార్టీ మాత్రమే, కాంగ్రెస్ విషవృక్షమైతే, ఆ వృక్షంలోని కొమ్మలాంటిది వై.యస్.ఆర్.కాంగ్రెస్, ఈ రెండు పార్టీలను మట్టికరిపిస్తేనే రాష్ట్రంలో దోపిడీ ఆగిపోతుందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుతింటున్న అవినీతిపరుల గుండెల్లో నిద్రపోతానన్నారు. తన తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని జగన్ వేలకోట్లు దోచుకున్నాడు. ఆ దోపిడీవల్లే ఈరోజు కటకటాల పాలయ్యాడు. రాష్ట్రాన్ని దోచుకున్న కొడుకును చూసి బాధపడాల్సిన ఆయన తల్లి విజయమ్మ, ఆందోళనలకు దిగడం బాధాకరమన్నారు. ఎంతోమంది ఈరోజు జగన్ వల్ల జైలుపాలయ్యారని, మరి వారిని జైల్లోపెట్టినప్పుడు వీరికి బాధనిపించలేదా అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపఎన్నికలకు కూడా జగన్ అవినీతే కారణమన్నారు. దోపిడీదారులకు ఎన్నికలలో పోటీచేసే అవకాశం లేకుండా చట్టం తీసుకురావాలన్నారు. దొంగలుదొంగలు ఊర్లు పంచుకుంటున్నట్లుగా కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి లాంటి పనిలేని, పనికిరాని, పనికిమాలిన ముఖ్యమంత్రిని తానింతవరకు చూడలేదన్నారు. అవినీతి పునాదులపై పుట్టిన వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ఇంకెంతోకాలం మనుగడ సాగించలేదన్నారు. రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేసిన కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు తిరిగి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. నెల్లూరు లోక్‌సభ నుండి తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తా చాటాలన్నారు.



ఈ పర్యటనలో ఆయన వెంట అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, బల్లి దుర్గాప్రసాద్, కురుగొండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



PDF Compressor Free Version



# మహానేత మరణం

(మొదటిపేజీ తరువాయి)

పోయినప్పడికీ పైలెట్ బయలుదేరడానికి అనుమతినివ్వడం, ఖేల్ హెలికాప్టర్ బయలు దేరిన 10నిమిషాల వ్యవధిలోనే "అగస్టా" వచ్చి బేగంపేట విమానాశ్రమంలోవాలడం, అవసరం లేకపోయినా హెలికాప్టర్‌ను పైలెట్ దారి మళ్ళించడం, ప్రమాదం జరిగిన 24గంటల వరకూ ప్రమాద స్థలాన్ని గుర్తించలేకపోయినట్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరించడం, ప్రమాదం అనంతరం దొరికిన "బ్లాక్" బాక్స్‌లో లభించిన సమాచారాన్ని ఇంతవరకూ బాహ్యప్రపంచానికి తెలియజేయకపోవడం ఇలాంటి అనేక ప్రశ్నలు సామాన్యుడినిసైతం పట్టి పీడిస్తున్నవే.

ఎవరు అవునన్నా కాదాన్నా ఆ మహానేత మరణం ఇప్పడికీ మిస్టరీయే. రెండవసారి రాజశేఖరరెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడానికి అభ్యంతరం చెప్పిన ఢిల్లీ పెద్దలకు, పైలెట్ భాటియా కుటుంబానికి అండగా ఆసరాగా నిలచి ఈనాటికీ వారి ఆలనాపాలనా చూస్తున్న కార్పొరేట్‌సంస్థకూ, వై.యస్ అధికారంలో వున్నప్పుడే ఆయన ఆశీస్సులతో శాఖలు మారి ఆయన ప్రయాణ వ్యవహారల్లో మంచిచెడులను చూడడానికి నియమితులైన అధికార యంత్రాంగానికి వై.యస్.మరణంలో బాధ్యత వుంది. "జాన్‌పెర్కిన్" ఆంగ్లంలో వ్రాసిన "ది కన్‌ఫెషన్స్ ఆఫ్ ఎన్ అమెరికన్ హిట్‌మాన్" పుస్తకంలో పేర్కొన్న అనేక సంఘటనలు మనకు వై.యస్ హెలికాప్టర్ ప్రమాదంపై అనుమానాలను రేకెతిస్తాయి. "ఒక దళారీ పశ్చాత్తపం"గా తెలుగులో అనువదింపబడిన ఈ పుస్తకంలో ప్రజాభిమానాన్ని అపారంగా మూరగొన్న దేశధినేతల్ని, ప్రజానాయకులని కొన్ని సంస్థలు కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం ఏ విధంగా హతమార్చామో స్పష్టంగా రచయిత పేర్కొన్నాడు.

"రాజన్న" కాలంచేసి వెయ్యిరోజులు గడిచాయి. మరో మూడ్నేల్లకి మూడేళ్లు నిండి పోతాయి. రోజులు గడుస్తున్నా, నాయకులు మారుతున్నా వాస్తవాలు మాత్రం బయటకు రావడంలేదు. నిజనిజాలేమిటో కాలమే తెలియజేయాలి..!

# పెట్రోల్ బంద్ విజయవంతం

పెట్రోల్ ధరల పెంపును నిరశిస్తూ గురువారం బీజేపీ, వామపక్షాలు నిర్వహించిన దేశవ్యాప్త బంద్ నెల్లూరుజిల్లాలో విజయవంతమైంది. ముందుగానే ఈ పార్టీలు దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చివుండడంతో ఆరోజు ఉదయం నుండే బస్సులను నిలిపివేసారు. దూరప్రాంత సర్వీసులను ఎక్కడిప్రాంతాల్లో అక్కడే నిలిపివుంచారు. హోటళ్లు, వ్యాపార సంస్థలు, సినిమా థియేటర్లు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. బీజేపీ, వామపక్షాల కార్యకర్తలు మోటార్‌బైక్‌ల మీద తమ పార్టీ జెండాలు పెట్టుకుని తిరుగుతూ బందును పర్యవేక్షించారు. ఈ బంద్‌కు తెలుగుదేశంపార్టీ, ఇతర రాజకీయ పార్టీలు కూడా తమ సంపూర్ణమద్దతును ప్రకటించాయి.

# ఏ.సి స్టేడియంలో టీఎస్సార్



వాకర్స్‌నుద్దేశించి ప్రసంగిస్తున్న టి.సుబ్బరామిరెడ్డి

నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి మే26వ తేదీన నెల్లూరు ఏ.సి.స్టేడియంలో ప్రచారం నిర్వహించారు. ఏ.సి.స్టేడియం వాకర్స్‌తో ఆయన సమావేశమయ్యారు. తనకు తెలిసిన మిత్రులను ఆప్యాయంగా పలుకరించడమే కాక, కొత్తవారిని పరిచయం చేసుకున్నారు. చల్లకొచ్చి ముంత దాచడం ఎందుకన్నట్లుగా తనకు ఓట్లేసి గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. అలాగే వారితో వాకింగ్ చేయడం వల్ల ఉపయోగాలపై చర్చించారు. వాకింగ్, వ్యాయామం శారీరకంగా, మానసికంగా మనిషిని దృఢంగా నిలబెడుతాయన్నారు. తాను కూడా ప్రతిరోజూ రెండు గంటల పాటు సైక్లింగ్, బ్రీతింగ్ వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం చేస్తుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రాఘవేంద్రశెట్టి, కార్యదర్శి ఎస్.బలరామయ్యనాయుడు, వి.అరుణాచలం, వి.సుందరరామిరెడ్డి, వి.హజరత్‌బాబు, ఎస్.నరసింహారెడ్డి, డాక్టర్ సాయినాథ్, డాక్టర్ ఎం.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఎల్.ఎల్.ఎఫ్ ప్రతిభ



కె.మేఘల



ఎం.రజని



ఎస్.గోవర్ధన్

పదవ తరగతి పరీక్షాఫలితాలలో నెల్లూరు వేదాయపాళెంలోని లిల్లీ లిటిల్‌ఫ్లవర్‌స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ స్కూలుకు చెందిన కె.మేఘల, ఎస్.గోవర్ధన్, ఎమ్.రజనీలు 9.8 పాయింట్లు సాధించి స్కూల్ టాపర్‌లుగా నిలిచారు. మొత్తం 102 మంది విద్యార్థుల్లో 35మంది గణితంలో 10పాయింట్లకు 10 పాయింట్లు సాధించారు. విశేషప్రతిభ చూపిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ఇ.సి.నారాయణరెడ్డి, డైరెక్టర్ ఇ.సి.కృష్ణచైతన్యలు అభినందించారు.

# శ్రీనివాస కల్యాణం

ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5గంటలకు నెల్లూరు మాగుంట లే-అవుట్‌లోని సిపిఆర్ కల్యాణమండపంలో టి.టి.డి, హిందూధర్మ ప్రచారపరిషత్ ధార్మిక సలహా మండలిలు శ్రీనివాస కల్యాణాన్ని భారీఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ కల్యాణానికి హాజరయ్యే వారు సంప్రదాయ దుస్తులతో రావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# మోడరన్‌లో నూరుశాతం ఫలితాలు

నెల్లూరు సరస్వతినగర్‌లోని మోడరన్ స్కూలు విద్యార్థులు పదోతరగతి పరీక్షలలో నూరుశాతం ఫలితాలు సాధించారు. 48మంది పరీక్షలు వ్రాయగా, 46మంది డిస్టింక్షన్ సాధించారని స్కూల్ కరస్పాండెంట్ వాకాటి విజయకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.




నివాళి..!

సౌమ్యుడు, వినయశీలసంపన్నుడు, అజాతశత్రువు

మా సోదరుడు

చిల్లకూరు రమణారెడ్డి గారు

మే30, బుధవారం తెల్లవారుజామున పరమపదించినారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

నివాళి ఘటిస్తున్నాం.

డా॥ సి.మోహన్‌రెడ్డి, చెన్నై

డా॥ సి.యం.కె.రెడ్డి - నిర్మల, చెన్నై

డా॥ సి.యం.కిషోర్‌రెడ్డి - లీలాదేవి, చెన్నై

డా॥ కె.ఆర్.రెడ్డి - హరిత, కాకినాడ

మరియు ఇతర కుటుంబసభ్యులు

# అభివృద్ధే నా మతం... పరోపకారం నా పథం

**- టీయస్సార్**



విడవలూరు, కొడవలూరు మండలాలలో నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా॥తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి ప్రజలు నీరాజనం పలికారు. అభివృద్ధి మాంత్రికుడు టిఎస్ఆర్‌కు స్వాగతం పలుకుతూ దారి పొడవునా బారులుతీరారు. ఈ మండలాలలోని ముదివర్తి, ఊటుకూరు, పెద్దపాళెం, రామతీర్థం, దండిగుట్ట, వావిళ్ల, దంపూరు, చౌకిచర్ల, కొడవలూరు, దామేగుంట, తలమంచి, బసవాయపాళెం, గుండాలమ్మపాళెం, వెంకన్నపురం తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు గడ్డపై పుట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించి సింహపురిసీమ సత్తాను చాటిన ఆయన్ను చూసేందుకు జనం ఎగబడ్డారు. జనంకోసం జీవించే మనిషి రాకతో జిల్లా అభివృద్ధి పరుగులు తీస్తుందని తటస్థులు సైతం ఆయన తమ సంఘీభావాన్ని ప్రకటిస్తోన్నారు. అభివృద్దే నా మతం, పరోపకారం నా అభిమతం, ప్రజాసేవే నా ఆశయం అంటూ టీఎస్ఆర్ సాగించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు మంత్రముగ్ధులయ్యారు. దానం, ధర్మం, ధ్యానం నా ఆయుధం అంటున్న ఆయన మాటలు అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేస్తోంది. 16సంవత్సరాలు ఎంపీగా ఉన్నా, కేంద్రమంత్రిగా పనిచేసినా, కేంద్ర మంత్రిస్థాయికి సమానమైన స్టాండింగ్ కమిటీకి ఛైర్మన్ అయినా, ఎన్నో పురస్కారాలు అందుకున్నా అది నెల్లూరుగడ్డ శక్తేనని సింహపురిపై తనకున్న మమకారాన్ని ఆయన చాటుకుంటున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది. ఏదైనా ఒక సంకల్పం అనుకుంటే నెరవేరేవరకు విశ్రమించని వ్యక్తి సుబ్బరామిరెడ్డి అని నానుడి. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని, అవసరమైన ప్రాంతాల మీదుగా నూతన రైల్వే లైన్లు వేయిస్తానని, కొత్తగా రైళ్లను తీసుకువస్తానని, బిట్రగుంటలో రైల్వే అనుబంధ ఫ్యాక్టరీలను నెలకొల్పేలా చేస్తానని, విమానాశ్రయాన్ని వచ్చేలా చేస్తానని చెబుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చిపడతాయని నిరుద్యోగయువత ఆశాభావంతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి ఇరిగేషన్‌ను ఆధునీకరించి జిల్లాను సస్యశ్యామలం చేస్తానని ప్రకటిస్తుండటంతో రైతులు ఆనందపడుతున్నారు. ప్రాంతాల వారీగా సమస్యలను ప్రస్తావిస్తుండటంతో పాటు స్థానిక సమస్యలపై సైతం ఆయన స్పందిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు టీఎస్ఆర్‌ని ఎంపీగా గెలిపించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. తాను ఒకరిని విమర్శించనని, ఇతరుల తనపై చేసే విమర్శలను పట్టించుకోనని, నా జీవితాశయం జిల్లాను అగ్రగామిగా అభివృద్ధి చేయడమేనంటూ చేస్తున్న ప్రచారం అన్నివర్గాలను ఆలోచింపజేస్తోంది.



దప్పులు కొడుతూ కేరింతలు కొడుతున్న టీఎస్సార్ అభిమానులు

- ఆఫ్ట్రాల్ జైలు జీవితం

## జగన్‌కు పెద్ద కష్టమేమీ కాదు

**- మేకపాటి రాజమోహన్‌రెడ్డి**



ఆఫ్ట్రాల్ నిన్నే కదా అరస్టయ్యాడు. ఇంతలోనే ఏం మునిగిపోయింది. జగన్‌కి జైలు జీవితం పెద్ద కష్టమైన విషయమేమీ కాదు. ఆయన ఎండనకా వాననకా ప్రజలలో తిరిగి ఇంతకంటే ఎక్కువ కష్టాల్ని అనుభవించి ఇక్కడికొచ్చారు. కాబట్టి దీని విషయం మనం పెద్దగా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. జగన్ అరస్టైన ప్రక్కరోజు ఆయనను పరామర్శించడానికి జగన్ కుటుంబసభ్యులతో సహా జైలులోకెళ్లిన రాజమోహన్‌రెడ్డి బయటకు వచ్చిన అనంతరం జగన్ జైలు జీవితం ఎలావుంది అన్న మీడియా ప్రశ్నకు పైవిధంగా స్పందించారు.

ఆఫ్ట్రాల్ నిన్నేకదా ఆయన వచ్చాడు, ఆయన్ను అరెస్టుచేసి ఆనందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలచేతిలో కొట్టుకుపోతుంది, ఇది జగన్‌కి పెద్ద కష్టమేం కాదు అని స్పందించి మేకపాటి అక్కడున్న విలేకరులనే కాక టీవీలు చూస్తున్న తెలుగుప్రేక్షకులందర్నీ విస్మయపరచారు.

మాటకు ముందూ వెనకా ఆఫ్ట్రాల్ అనే పదాన్ని జోడించే రాజమోహన్‌రెడ్డికి జగన్ జైలుకు వెళ్లడం ఆఫ్ట్రాల్‌గా కనిపించిందా..? అని ముక్కున వేలేసుకున్నారు. నిత్యం లక్షలాదిమంది అభిమానులు, ఆప్తులు, ఆత్మీయుల, జనం మధ్య తిరగడం వేరు, కేవలం నాలుగుగోడల మధ్య ఒంటరిగా నిందితుడిగా జైలులో గడపడం వేరు. అదీ ఇదీ ఒకేలా పోల్చి ఇది జగన్‌కు పెద్దగా కష్టమైన విషయం కాదని మాట్లాడిన ఆయన విషయపరిజ్ఞానాన్ని చూసి ఆ పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్నారు.


## ఆరోగ్యానికి నాబార్డు నిధులు

**- డా॥మాశిలామణి**




నాబార్డు నిధులు 25లక్షల రూపాయలు రామతీర్థం, గిద్దలూరు, పీహెచ్‌సీలకు ఒక్కొక్కదానికి మూడున్నర లక్షల వంతున, కోట సామాజిక కేంద్రం అభివృద్ధికి 15లక్షల రూపాయలు వంతున విడుదల అయ్యాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా॥మాశిలామణి బుధవారం తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో, కాన్పులు నిర్వహించుటకు, శస్త్రచికిత్స పరికరాలు కొనుగోలుకు ఈ నిధులు వెచ్చించటం జరుగుతుందని ఆయన వివరించారు. కోట హాస్పిటల్‌కు ఒక మత్తువైద్యుని, గర్భకోశ వ్యాధుల నిపుణురాలిని త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు ఆయన వివరించారు.


JUNE 2012



| S | M | T | W | T | F | S | S | M | T | W | T | F | S | S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 | | | | | | | |





HOTEL ATHIDHI Grand

the grand experience

FACILITIES:

- 52 Well Furnished Deluxe A/c.Rooms
- Multicuisine Restuarant
- Banquet Hall(200 Members)
- Board Room
- 2 Modern Lifts
- Valet Car Parking
- Inter-Com & Internet
- Travel Desk & Lockers

@ SRI SAILAM TOWERS (Reliance Upstairs)
Police Office Road , Nellore.
Phones : 0861-2350111, 2350222, 2350333, 2350444

కదంబం

## వాంఛల పంజరంలో...

కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి
కనిగిరి, 99487 74243.

ఈ వ్యవస్థమీద విస్తరిస్తున్న
పైశాచిక ఎడారి
పచ్చపచ్చని ఆలోచనలను అంతరింపజేస్తూ
ఊహాతీత చీకటి చర్యలకు తెరువులేతుకుతూ...

ఊహల పడవమీద ఊగిసలాడుతున్న
అధికారోన్మాదం!
మనోస్థలి మీద పోటెత్తే
అహంకారపు ధుని
కుటిల ఊహాలకు కోరలుచెక్కుతు
అవినీతిని కాటేస్తున్నట్లే నటిస్తూ
ప్రతికూలురపై పెట్రేగుతున్న
ప్రతీకార పంజా విసుర్లు!

నిశ్శబ్దంగా చూస్తున్న కాలానికి
కళ్లెం వేస్తున్నామనే భ్రమల్లో
చిత్ర విచిత్రంగా పరిభ్రమిస్తూన్న
అంధకారపు బొమ్మలు!
కాలం కన్నెప్పుడూ అగ్నిశూలమని
క్రూరకృత్యాలను తుడిచిపెట్టే
ధర్మజ్ఞానని ఎరుగకనే....
వాంఛల పంజరంలోన వాలినపిట్ట
పాతముచ్చట్లను
సరికొత్త లాభాపేక్షనురాగాలుగా వినిపిస్తుంది!
కక్ష సాధింపు చర్యలకు పూనుకుంది!
అవగాహనించుకోవాలేకాని

ఒక్కోసారి శత్రువై
వెంటాడే పగ, వేటాడే ద్వేషమూ
నిష్ఫల జాప్యం నుండి వీరుణ్ణి మేల్కొలుపుతూ
లక్ష్యానికి రూపమిస్తూ
విజయపతాకానందిస్తుంటాయ్!

## గూడూరు డివిజన్ వార్తలు

## నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

### ఆటోవాలాలకు సి.ఐ హెచ్చరిక



నిబంధనలను అతిక్రమించి ఆటోలు నడిపే ఆటోవాలాలపై కఠినచర్యలు తీసుకుంటామని గూడూరు టౌన్ సిఐ ఉప్పాల సత్య నారాయణ హెచ్చరించారు. గత నెల 26న ఆయన టవర్‌క్లాక్ సెంటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న పలు ఆటోలపై దాడులు నిర్వహించి వారికి భారీగా జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నిబంధ నలను పాటించకుండా ఆటోలు నడుపుతూ ప్రమాదాలకు కారణమ వుతున్నారని, వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఆర్టీసి బస్టాండ్ నుండి రైల్వేస్టేషన్ వరకు గల ప్రధాన రహదారి పై ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారణ మవుతున్నారని, వారిపై చర్యలు తప్పవన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్ల నుండి భారీగా అపరాధ రుసుం వసూలు చేశారు. దాదాపు పదివేల రూపాయలను ఆటోవాలాల నుండి వసూలు చేసినట్టు ఆయన తెలిపారు.

# ఓదార్పు ఓవర్‌టు జైల్

శ్రీను గల్పిక

అది మతకలహాల రహిత నగరంగా 'ఐఎస్ఐ' గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం. ఆ నగరంలో సిబిఐ కార్యాలయం వున్న 'దిల్‌కుష' అతిథి భవనం. అక్కడంతా కోలాహలంగా వుంది. పోలీసుల హడావిడి జాస్తిగా కనిపి స్తుంది. ట్రిబుల్ ఎక్స్ టీవీ, టీవీ 10.5, జంతర్ మంతర్ టీవీ, ఛానెల్ 420 వంటి టీవీల ప్రతి నిధులంతా అక్కడే గుడారాలు వేసుకుని వున్నారు. అందరి గుడారాలలోనూ కిరోసిన్‌స్టౌలు, కొన్ని వంట పాత్రలు వున్నాయి. అక్రమాస్తుల కేసుకు సంబంధించి సిబిఐ విచారణ కోసం వైయస్సార్ కాంగ్రెస్ అధినేత ఇంకొద్ది సేపట్లో అక్కడకు రాబోతున్నాడు... అందుకే అక్కడంత హడావిడి.

ట్రిబుల్‌ఎక్స్ టీవీ ప్రతినిధి శూర్పలేఖ అందరి కంటే ముందుండాలనే ఆత్రంతో తన రిపో ర్టింగ్‌ను మొదలుపెట్టింది. అవతల స్టూడియోలో స్పీడ్ చిన్నారావు వార్తలు చదువుతూ... శూర్ప లేఖ... ఇప్పుడు దిల్‌కుష అతిథిగృహానికి జగన్ ఎంతసేపట్లో రాబోతున్నాడు... దీని గురించి ఏమైనా సమాచారం వుందా? అని అడిగాడు. దానికి శూర్పలేఖ... చిన్నారావు... గంట క్రితమే జగన్ నిద్రలేచి లీటర్ నీళ్లు తాగాడు... ఆ దృశ్యాన్ని మనవాళ్లు షూట్ చేసారు. గడ్డం చేయించుకుందామంటే బార్బర్‌షాపులు అప్పుడే తెరచి వుండవని తెలుసుకుని ఆ ప్రయత్నాన్ని మానుకుని బాత్‌రూంలోకి వెళ్లాడు. ఆయనతో పాటే మన కెమెరామెన్ కూడా పోబోతుండగా అక్కడి సెక్యూరిటీ అడ్డుకున్నారు. లేకుంటే ఆయన బాత్రూం సన్నివేశాలను కూడా లైవ్ ఇచ్చివుండే వాళ్లం. బాత్రూం నుండి వచ్చాక ఆయన డ్రస్ వేసుకుని ప్రార్థనచేసి, టిఫిన్ తిని, ఇప్పుడే దిల్ కుషకు బయల్దేరినట్లు తెలిసింది. ఇంకొద్దిసేపట్లో ఆయన ఇక్కడకు వచ్చే అవకాశాలున్నాయి... చిన్నారావు అని చెప్పింది. సరే శూర్పలేఖ... మీరు జగన్ దిగినప్పటి నుండి లోపలికెళ్లి మళ్లీ బయటకొచ్చేదాకా ఒక్క క్షణాన్ని కూడా వదల కుండా షూట్ చేయండి... మీకు మధ్యాహ్నానికి కావాల్సిన భోజనానికి బియ్యం, కూరగాయలు, కారం, ఉప్పు వంటివి మన స్టాఫ్‌చేత పంపిస్తు న్నాను అని లైన్ కట్ చేసాడు. అంతలో జగన్ కారు అక్కడకు వచ్చింది. మీడియా అంతా ఆయనను చుట్టు ముట్టింది. అయినా ఆయన నేరుగా లోపలకు వెళ్లిపోయాడు.

అక్కడ ఒక గదిలో సీబీఐ జె.డి లక్ష్మీనారా యణ వున్నాడు. ఆ గదిలోనే రెండు డబుల్‌కాట్ మంచాలున్నాయి. జగన్‌ను కూర్చోబెట్టి లక్ష్మీనారా యణ... నీ అక్రమాస్తులకు సంబంధించి నిజాలు చెప్పు అని అడిగాడు. నావి అక్రమఆస్తులు కాదు అన్నీ సక్రమ ఆస్తులే... కావాలంటే అన్ని లెక్కలు కరెక్ట్‌గా వున్నాయి చూసుకోండి అని చెప్పాడు. దానికి లక్ష్మీనారాయణ... నీ నుండి ఈ సమా ధానం వూహించిందే... కాకపోతే మా విచారణ మేం చేయాలి కాబట్టి అడిగాం... మాకు కావా ల్సిన సమాధానాలు మీ నుండి రాబట్టాలను కోవడం మగపీనుగు నుండి పాలు పిండాలను కోవడమే అవుతుంది. మీరు ఓదార్పుయాత్రల్లో తిరిగి తిరిగి అలసిపోయారు... మేం ఈ రాష్ట్రంలో అవినీతి కేసులను శోధించి వేధించి విసిగిపోయాం... మీరు ఆ మంచంలో పడు కోండి... నేను ఈ మంచంలో పడుకుని నిద్రపో తాను. మధ్యాహ్నం లంచ్‌టైంలో మావాళ్లే నిద్ర లేపుతారు. లంచ్ కానిచ్చి మళ్లీ నిద్రపోదాం... సాయంత్రం 6గంటలకు లేచి ఎవరిళ్లకువాళ్లం వెళ్లిపోదాం... ఇలా మూడురోజులు జరుగు తుంది. మూడోరోజు సాయంత్రం సుదీర్ఘవిచారణ అనంతరం మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటి స్తాం... ఆ తర్వాత కోర్టులోనే మీ కేసు తేలుతుం దన్నాడు. జగన్‌కు కూడా తిరిగి తిరిగి ఒళ్లు నొప్పులుగా వుండడంతో ఆ ప్రతిపాదన నచ్చి ఓకే అనేసాడు. తర్వాత చెరొక మంచంలో పడుకుని విశ్రాంతి తీసుకోసాగారు.

ఆ సమయంలో బయట... ట్రిబుల్‌ఎక్స్ టీవీ ప్రతినిధి శూర్పలేఖ రిపోర్ట్ చేస్తూ... స్పీడ్ చిన్నారావు గారు... లోపల ఇప్పుడే సిబిఐ విచారణ మొదలైంది. యూఆర్ కంఫర్టబుల్ అని జగన్‌ను జె.డి అడిగారు. యస్... ఐయామ్ కంఫర్ట్ అని జగన్ చెప్పాడు. టీ తీసుకుంటారా? పాలు తీసుకుంటారా? బ్రూ తాగుతారా? లేక బూస్ట్ తెమ్మంటారా? అని జేడీ అడిగాడు. తాగడం, తినడం అంతా కూడా ఓదార్పుయాత్ర లోనేనని జగన్ చెప్పాడు. మీరు వేసుకున్న షర్ట్ బాగుంది, ఏ షోరూంలో కొన్నారని జేడీ అడి గాడు. చందనబ్రదర్స్‌లో 50శాతం డిస్కౌంట్‌లో వస్తుంటే కొన్నానని జగన్ చెప్పాడు. ఇలా వారి మధ్య విచారణ జరుగుతుంది చిన్నారావు అని చెప్పి శూర్పలేఖ ఆయాసపడసాగింది. వెరీగుడ్ శూర్పలేఖ... మీరు లోపల జరిగేది మన ప్రేక్ష కుల కోసం ఎప్పటికప్పుడు అందిస్తూ వుండండి. వీలైతే సిబిఐ విచారణ దృశ్యాలను కూడా అందిం చేందుకు ప్రయత్నించండి అని చిన్నారావు లైన్ కట్ చేసాడు.

మధ్యాహ్నమైంది... జగన్, జేడీలు భోజనం కానిచ్చేసి మళ్లీ నిద్రకు ఉపక్రమించారు. బయట మీడియా ప్రతినిధులకు టెన్షన్‌తో ఆకలి కూడా చచ్చిపోయి ఎండకు మలమలమాడసాగారు. సాయంత్రం 6గంటలయ్యింది. జె.డి, జగన్ నిద్రలేచారు. చాలాకాలం తర్వాత బాగా నిద్ర పోవడంతో జగన్ మొహం వాచిపోయింది. జె.డి తన కారులో ఇంటికెళ్లిపోయాడు. జగన్ తన కారులో బయటకొచ్చి... విలేకరులతో విచారణ ప్రశాంతంగా ముగిసింది... రేపుకూడా విచా రణకు రమ్మన్నారు అని చెప్పి వెళ్లిపోయాడు. అప్పుడు ట్రిబుల్‌ఎక్స్ టీవీ శూర్పలేఖ రిపోర్ట్ చేస్తూ... చిన్నారావు... జగన్ ముభావంగా సమాధానం చెప్పాడు... సీబీఐ ఆయన ముఖం వాచేలా ప్రశ్నలు వేసినట్లుంది... కాబట్టే ఆయన ముఖం బాగా ఉబ్బినట్లుంది... అని చెప్పింది. దానికి చిన్నారావు... బాగా కనిపెట్టావు శూర్ప లేఖ... అదే జరిగివుంటుంది. జగన్‌ను అరెస్ట్ చేసేదాకా మన టీవీలో రెండో ప్రోగ్రామ్ లేదు. మీకు దిండు, దుప్పట్లు పంపిస్తున్నాం... ఈ రాత్రికి... సారీ జగన్ విచారణ పూర్తయ్యి అరెస్ట్ చేసే దాకా మీరు అక్కడే వుండాల్సి వస్తుంది. టేక్ కేర్ అంటూ లైన్ కట్‌చేసాడు.

మొదటిరోజు లాగానే రెండోరోజు గడిచింది. రెండోరోజు లాగానే మూడోరోజు గడిచింది... ఆరోజు సాయంత్రం జగన్ అరెస్ట్ అంటూ సిబిఐ అధికారులు అధికారికంగా ప్రకటించారు. వెం టనే బయటవున్న మీడియా ప్రతినిధులు ఒకరి కొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఎందుకంటే ఆరోజన్నా ఇంటికి పోవచ్చనే ఆనందంతో!

నాలుగోరోజు సిబిఐ కోర్టులో జగన్‌ను హాజరు పరిచారు. ఇరువర్గాల వాదోపవాదాల అనంతరం జగన్‌ను రిమాండ్‌కు ఆదేశిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేసారు.

అది చంచల్‌గూడ జైలు. జైలు రోడ్డంతా జగన్ ఫోటోలతో బ్యానర్లే... జైలులో ఓదార్పు యాత్రకు విచ్చేస్తున్న మా జగనన్నకు స్వాగతం... సుస్వాగతం... ఇట్లు ఖైదీకన్నయ్య... ఇలా రకర కాల పేర్లతో బ్యానర్లు... పోలీసు బందోబస్తు మధ్య జగన్ జైలుకు వచ్చాడు. ఖైదీలు పూలు చల్లుతూ ఆయనకు ఘనస్వాగతం పలికారు. జగన్ చిరునవ్వులు చిందిస్తూ... ఖైదీల చెంపలు నిమురుతూ, తల తడుముతూ... ఎలావున్నారు తమ్ముళ్లు... బాగున్నారా అన్నయ్యలు... జైలులో మీకన్నీ సౌకర్యంగా వుంటున్నాయా అని పరా మర్శించసాగాడు. రోజూ మిమ్మల్ని టీవీలలో చూస్తున్నామయ్యా... మిమ్మల్ని నేరుగా కలుసు కోవాలని తపన పడుతున్నాం... ఈరోజు మీరే మా దగ్గరకు వస్తున్నారని తెలిసి పండుగ చేసుకు న్నామన్నాడు ఖైదీ కన్నయ్య. నేను కూడా అంతే నన్నా... బయట జనాలను ఓదారుస్తున్నానే గాని... జైలులో ఖైదీలను ఎలా ఓదార్చాలా అని ఆలోచించాను.. ఈరోజు సీబీఐ పుణ్యమా అని నాకు ఈ అవకాశం దొరికింది. బెయిల్ వచ్చేదాకా ఇక్కడే నా ఓదార్పుయాత్ర... నా చుట్టూ జనం వుంటే నాకు ఇల్లయినా ఒకటే, జైలైనా ఒకటే... మిమ్మల్ని కలిసి ఓదార్చే అవకాశం కల్పించినందుకు ఆ సీబీఐకి థ్యాంక్స్ అని చెప్పాడు జగన్. తర్వాత వారితో కలిసి సరదాగా మాట్లాడుకోసాగాడు.

ఆ సమయంలో బయట ట్రిబుల్‌ఎక్స్ టీవీ శూర్పలేఖ... చిన్నారావు... ఇప్పుడే జగన్ జైలు లోకి వెళ్లాడు. నాకీ దుస్థితేంటిరా భగవంతుడా అనుకుంటూ తనలో తానే కుమిలిపోతూ ఒంట రిగా కూర్చుని ఏడుస్తున్నాడు... అని చెప్పుకుం టూపోతుంది.

*****

## మతిస్థిమితంలేని మహిళకు ఐసిడిఎస్ చేయూత



మహిళను చేరదీసిన రేవతి, శారదమ్మ

మతిస్థిమితం లేకుండా గాయాలతో తిరుగుతున్న ఓ మహిళను ఐసిడిఎస్ అధికారులు చేరదీసి సపర్యలు చేసి నెల్లూరులోని సర్వీసు హోంకు పంపిన సంఘటన గత నెల 26వ తేదీ గూడూరు పట్టణంలో చోటుచేసుకొంది. గుంటూరుజిల్లా బాపట్లకు చెందిన ఉమామహేశ్వరి అనే మహిళ మతిస్థిమితంలేకుండా ఊరూరా తిరుగుతున్న నేపథ్యంలో ఆమెను ఎవరో తీవ్రంగా గాయపరిచారు. ఇటీవల గూడూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విఘ్నేశ్వరపురం ప్రాంతంలో రోడ్డుపై తచ్చాడుతున్న ఆమెను గుర్తించి ఏరియా అంగన్‌వాడీ కార్యకర్త రేవతి చేరదీసి సపర్యలు చేసి వివరాలు అడగ్గా తనది బాపట్ల అని, తాను ఎందుకు ఇల్లువిడిచి వచ్చానో తెలియదని, తనను కొంతమంది శనివారం ఉదయం ఓజిలిమండలం రాచపాళెం వద్ద తీవ్రంగా గాయపరచడంతో గూడూరుకు చేరుకున్నానని వివరించింది. దీంతో అంగన్‌వాడీ కార్యకర్త రేవతి వెంటనే ఈ విషయాన్ని స్థానిక అర్బన్ ప్రాజెక్టు సిడిపివో శారదమ్మకు సమాచారం అందించడంతో ఆమె వెంటనే చేరుకొని ఆ మహిళకు అవసరమైన బట్టలు ఇచ్చి నెల్లూరులోని మహిళా ప్రాంగణానికి బస్సులో పంపారు. ఈమె వెంట సూపర్‌వైజర్ ప్రమీల ఉన్నారు.

PDF Compressor Free Version



### మేషం

అశ్విని, భరణి, కృతిక 1 పాదము

ఆర్థికరంగంలో పెరుగుదలకు అవకాశాలు బాగుంటాయి. వృత్తి వ్యాపార జీవనంలో ఆదాయం పెరుగుతుంది. అయితే పనితీవ్రత ఉంటుంది. పనులు టెన్షన్ పెట్టుచు జరుగుతుంటాయి. కుటుంబంలో ముఖ్య పనులందు సంప్రదింపులు, శుభకార్యప్రయత్నాలు జరుగుతాయి. బంధుమిత్రులకు మాట, డబ్బురూపంలో సహాయపడతారు. పోటీపరీక్షలు సంతృప్తినిస్తాయి.

### వృషభం

కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

అనుకున్న పనులు సక్రమంగా జరిగిపోతాయి. అయినా శ్రమటెన్షన్ ఎక్కువగా ఉంటుంది. మిమ్మల్ని కాదనుకున్న వారు చేరువకాగలరు. క్రొత్తగా ఆర్థికపరమైన అవకాశాలు లభిస్తాయి. ప్రముఖులను కలుసుకొనడం, క్రొత్త వ్యాపార ప్రయత్నాలు జరగడం ఉంటుంది. వైద్య, వ్యవహారపరమైన ఖర్చులు అధికంగా ఉంటాయి. ఉద్యోగులకు అధికారవర్గ సహాయం, బాధ్యతలు బాగుంటాయి.

### మిథునం

మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఆర్థికంగాఒడుదుడుకులుండి, ఇబ్బందులుపడతారు. వృత్తి వ్యాపారాలలో ఆశించిన ఆదాయం ఉండదు. ఏదో ఒకరూపంలో ఖర్చులు అదనంగా ఉంటుంటాయి. కుటుంబసభ్యులలోను, బంధువర్గంలో అనారోగ్య బాధలుంటాయి. న్యాయపరమైన కేసులు వాయిదా పడగలవు. ఆర్థిక వ్యవహారాలలో అయిన వాళ్లే ఇబ్బందులుపెడతారు. వస్తు వాహన రిపేర్లు కలుగవచ్చు.

### కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

క్రొత్తగా పెట్టుబడికి అవకాశాలు, వ్యాపార భాగస్వామ్య అవకాశాలుంటాయి. అదనపు సంపాదన బాగుంటుంది. స్థిరాస్తుల లావాదేవీలు నిర్వహిస్తారు. బుధగురువారాలలో ఆర్థికావకాశాలకు ఇబ్బందికలుగుతుంది. అధికారులకు ప్రభుత్వ వత్తిడి పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలను జాగ్రత్తగా గమనించుకొనండి. శుభకార్య ప్రయత్నాలకు అనుకూలం. ప్రముఖులతో సఖ్యత పెరుగుతుంది.

### సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

అనుకున్న పనులు విజయవంతంగా జరుపుతారు. ముఖ్యమైన కాగితాలు, డబ్బు లేక వస్తువు పోగొట్టుకునే అవకాశం ఉన్నది. వృత్తివ్యాపారాలలో ఆటంకాలు దాటుకొని ఆదాయము పెంచుకొంటారు. ఉద్యోగప్రయత్నాలలో అవకాశాలు దొరకవచ్చును. శుభకార్యనిర్ణయాలు జరుగగలవు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగులు అధికారులుగాని భాధ్యత నిర్వహణలో గుర్తింపు పొందుతారు.

### కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

విభేదాలున్న చోట సర్దుబాటు చేసుకొంటారు. వృత్తి వ్యాపార రంగాలలో అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. కుటుంబసమస్యలు, ఆర్థిక సమస్యలు పరిష్కారానికి వస్తాయి. ఇతరుల సలహాలు, నిర్ణయాలపై ఆధారపడి ప్రవర్తించవద్దు, ఉద్యోగులకు అధికారులకు అదనపు బాధ్యతలు పైనబడగలవు. బంధుమిత్రులను ప్రముఖులను కలుసుకొంటారు. ప్రభుత్వ అనుమతులు ఆలస్యంకాగలవు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది 01.06.2012 నుండి

తేది. 07.06.2012 వరకు.

ఈవారం వృషభంలో రవిబుధగురుశుక్రకేతువులు, 4వ తేది నుండి మిథునంలో బుధుడు, సింహంలో కుజుడు, కన్యలోశని, వృశ్చికంలోరాహువు, తులవృశ్చికధనుస్సులలో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము:

జూన్ 1వ తేదీ నుండి శుక్రమౌఢ్యమి ప్రారంభము.

7వ తేదీ గురువారము మృగశీర్షకార్తె ప్రారంభము.

### ముహూర్తములు :

ముహూర్తములులేవు.

### జ్యేష్ఠమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 01 | శుక్ర | ద్వాదశి | రా॥గం.12.30ని॥ |
| తేది. 02 | శని | త్రయోదశి | రా॥గం.10.04ని॥ |
| తేది. 03 | ఆది | చతుర్దశి | రా॥గం.7.36ని॥ |
| తేది. 04 | సోమ | పూర్ణిమ | సా॥గం.5.10ని॥ |

### జ్యేష్ఠమాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 05 | మంగళ | పాడ్యమి | ప॥గం.2.52ని॥ |
| తేది. 06 | బుధ | విదియ | మ॥గం.12.45ని॥ |
| తేది. 07 | గురు | తదియ | ఉ॥గం.10.56ని॥ |

### తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వ్యాపారవర్గాలలో అభివృద్ధి ఉండక, పోటీపెరిగి, నిరుత్సాహపడతారు. వృత్తి, వ్యాపారాలలో ఆదాయం తగ్గుతుంది. బంధువర్గంలోను, కుటుంబంలోను అనారోగ్య బాధలుంటాయి. అనుకోని అదనపు ఖర్చులుంటాయి. ఉద్యోగులపై, వ్యాపారులపై ప్రభుత్వ అధికారులవత్తిడి ఉంటుంది. పనులందు టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. వస్తు, వాహన గృహరిపేర్లుంటాయి.

### వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థికస్థితి బాగుండి వృత్తివ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. స్థిరాస్తుల లావాదేవీలు జరుగుతాయి. సోదర, బంధువర్గం వల్ల ఉపకారం పొందుతారు. సకాలంలో బిల్లులుకట్టడం, చెల్లింపులు జరుపుతారు. ఇతరులకు డబ్బు, మాట సహాయం చేస్తారు. రావలసిన బాకీలు కొంత మేరకు లభిస్తాయి. కోర్టుకేసులందు ఊరట లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలుంటాయి.

### ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఆర్థికంగా చిన్నచిన్న ఇబ్బందులు కలుగవచ్చును. ఆశించిన స్థాయిలో వృత్తి వ్యాపారాలలో ఆదాయముండదు. కుటుంబంలో అనవసర ఖర్చులు పెరగడం, చేస్తున్న పనులునిదానంగా ఉండటం, సంతృప్తి లేకపోవడం జరుగుతుంది. ఉద్యోగులపై అదనపు పనులు, అధికారవర్గ వత్తిడి ఉంటుంది. తొందరపడి పెట్టుబడులు పెట్టకండి. క్రయవిక్రయాలలో పేచీలువచ్చి సర్దుబాటు జరుగుతుంది.

### మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆర్థిక పరిస్థితివృద్ధికరంగా ఉండి వృత్తివ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. అయినా ఖర్చులపై అదుపు ఉండదు. అవసరాలకు ఋణాలు చేయవలసి వస్తుంది. వాహన ప్రమాదాలు శరీరానికి గాయాలు తగలవచ్చు కావున జాగ్రత్త అవసరం. బంధువర్గ అనారోగ్య వార్తలు వింటారు. కోర్టుపరమైన అంశాలలో వ్యతిరేకత ఉంటుంది. తల్లిసోదరవర్గంతో స్వల్ప ఇబ్బందులు ఏర్పడవచ్చును.

### కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

వృత్తిపరంగా పనివత్తిడిపెరగడం, ఆదాయం బాగుంటుంది. వ్యాపారవర్గాలకు అభివృద్ధి రాబడి బాగుంటుంది. కొన్ని ముఖ్య విషయాలలో ధైర్యంగా ముందుకుపోయి పనులు జరుపుకుంటారు. రావలసిన బాకీలు, ప్రభుత్వ అనుమతులు పొందుతారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, అధికారులతో సఖ్యత బాగుంటుంది. బంధుమిత్రుల సహకారం, కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

### మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

వృత్తివ్యాపారాలను ఒక ప్రణాళికబద్ధంగా వృద్ధిపరచుచూ, ఆదాయమును పెంచుకొంటారు. ముఖ్య అవసరాలు, నిర్మాణాలకు ఋణం చేయవలసిరావచ్చును. క్రొత్త వస్తువులు సమకూర్చుకొనడం, స్థానమార్పుల ప్రయత్నాలు జరుగుతాయి. ఇతరులకు మాటలు, ధనరూపంలో సహాయం చేస్తారు. ఆత్మీయులను బంధువులను కలుసుకొంటారు. పెట్టుబడుల మీద ఆదాయం ఉంటుంది.

## పెట్రోల్ ధర వెంటనే తగ్గించాలి

### - సిపిఎమ్

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి కటికాల వెంకటేశ్వర్లు డిమాండ్‌చేశారు. మే26న గూడూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు గణనీయంగా తగ్గినా కేంద్రప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ గతంలో ఎన్నడూలేని విధంగా పెట్రోల్ లీటర్‌కు 8రూపాయల వరకు పెంచడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలకు పెట్రోల్ నిత్యావసరమైందని, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో కనీసం పార్లమెంట్‌లో ఈ పెంపు నిర్ణయాన్ని ప్రస్తావించకుండా హడావుడిగా పెట్రోల్ ధరలు పెంచడం వలన సామాన్య, మధ్య, పేదతరగతి వర్గాలకు అధిక భారం కానున్నదన్నారు.

పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచడం సమంజసంకాదన్నారు. అప్రజాస్వామికంగా ప్రభుత్వం పెట్రోల్ ధరలను పెంచడాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ధరను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం డివిజన్ కార్యదర్శి ఎన్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్‌ఏంజల్స్ విజయకేతనం

గూడూరు మండలం, బిల్లకూరులోని లిటిల్ ఏంజల్స్ పబ్లిక్‌స్కూలు విద్యార్థులు ఇటీవల వచ్చిన సి.బి.ఎస్.ఇ 10వ తరగతి ఫలితాలలో రికార్డుస్థాయిలో విజయం సాధించారు. పరీక్షలు వ్రాసిన 54 మంది విద్యార్థులలో 50మందికి 10కి 10పాయింట్లురాగా, ముగ్గురికి 9.8 పాయింట్లు, ఒకరికి 9.4పాయింట్లు వచ్చాయి. అత్యధిక మంది 10పాయింట్లతో అత్యుత్తమ ఫలితాలు సాధించడం, ఏ ఒక్కరూ ఫెయిల్‌కాకుండా 100శాతం విద్యార్థులు పాసవడం విశేషం. ఈ ఫలితాల వెనుక ఉపాధ్యాయుల కృషి వుందని కరస్పాండెంట్ బి.సుబ్రహ్మణ్యంరెడ్డి పేర్కొని వారికి అభినందనలు తెలిపారు.

## రక్తదానానికి యువత ముందుండాలి

### - సినీనటుడు కృష్ణుడు



రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడంలో యువత ముందుండాలని సినీ నటుడు కృష్ణుడు పిలుపునిచ్చారు. మే 26న గూడూరు కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ఎంతో మంచిదన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తాన్ని దానం చేస్తే ప్రాణదానం చేసిన వారవుతారన్నారు.

ఈ సమావేశంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు కొండా లక్ష్మీనారాయణ(కాశీ) మాట్లాడుతూ పట్టణంలోనివారు గూడూరులోని జిఎస్ఆర్ కల్యాణమండపంలో రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో రక్తాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య, ప్రభాకర్, పోకూరు ఆనందకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## పెళ్లి సంబంధాలు

### వధువు కావలెను

1. 1984 జనవరి 15 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(ఇ.సి.ఇ), యం.బి.ఎ(హైదరాబాద్). ఉద్యోగం జీనాలండ్ కంపెనీ, హైదరాబాద్. జీతం నెలకు 25,000/-. ఆస్తివిలువ 1కోటి. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1983 నవంబరు 7 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విప్రో(హైదరాబాద్). జీతం నెలకు 1లక్ష. ఆస్తివిలువ 41/2కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1980 మే 28 జననం. ఎత్తు 5'7". చదువు బి.టెక్(సివిల్). ఉద్యోగం యస్.యన్.సి(లావెలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఇండియా లిమిటెడ్). జీతం నెలకు 50,000/-. ఆస్తివిలువ 1కోటి. రెడ్డి మధ్యతరగతి వ్యవసాయకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
4. 1983 మార్చి నెల 12 జననం. ఎత్తు 5'11". చదువు బి.కాం, యం.బి.ఎ. ఉద్యోగం అచల ఐటీ సొల్యూషన్స్(బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్). జీతం నెలకు 30,000/-. ఆస్తివాటా 20లక్షలు మధ్యతరగతి రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం కృష్ణజిల్లా.
5. 1984 ఆగష్టు 2 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ(మెకానికల్). ఉద్యోగం టెక్నాలజీ అనలిస్టు, ఇన్ఫోసిస్(హైదరాబాద్). జీతం 55,000/-. ప్రస్తుత ఉద్యోగం బెల్లెవ్యూ వాషింగ్టన్(అమెరికా). జీతం నెలకు 4000డాలర్లు. ఆస్తివాటా 1కోటి. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.

### వరుడు కావలెను

6. 1988 ఆగష్టు 8వ తేదీ జననం. ఎత్తు 5'4". చదువు బి.కాం, యం.బి.ఎ. ఆస్తివాటా 80లక్షలు. మధ్యతరగతి రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1987 మార్చి 18 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్., యం.బి.ఎ. ఉద్యోగం మెడిప్లస్. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
8. 1986 మార్చి 3 జననం. ఎత్తు 5'1". చదువు యల్.యల్.బి(గుంటూరు). ప్రస్తుతం అడ్వకేట్, హైకోర్టు, హైదరాబాద్. ఉన్నతమైనరెడ్డి వ్యాపార రైతుకుటుంబం. ఆస్తివాటా 30లక్షలు. స్వస్థలం కృష్ణాజిల్లా.
9. 1987 మే 7 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్. ఉద్యోగం టీమ్‌లీడర్, టి.సి.యస్ హైదరాబాద్. ఉన్నతమైనరెడ్డి కుటుంబం. ఆస్తివిలువ 10కోట్లు. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
10. 1986 ఆగష్టు 1 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హెచ్.సి.యల్. మద్రాసు. ఆస్తివాటా 3కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి. 25-9-413. పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.

98480 34522
94406 39460.

పోస్ట్‌బాక్స్ నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

# జగన్‌కు జనమే రక్ష

(మొదటిపేజీ తరువాయి)

అక్రమాస్తుల కేసులో జగన్ అరెస్టయ్యాడు. మే 25వ తేదీన సిబిఐ విచారణకు ఆయన హాజరయ్యాడు. 25, 26, 27తేదీలలో సిబిఐ జె.డి లక్ష్మీనారాయణ ఆయనను విచారించారు. విచారణలో ఆయనేం అడిగాడో, ఈయనేం చెప్పాడో ఎవరికీ తెలియదు. కాని 27వ తేదీ సాయంత్రం విచారణకు సహకరించలేదని సిబిఐ అధికారులు ఆయనను అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. జగన్ అరెస్ట్ ముందుగా ఊహించిందే! 28వ తేదీ ఆయన సిబిఐ కోర్టుకు హాజరుకావాల్సివున్నా, సిబిఐ ముందురోజే అరెస్ట్ చేసి దిల్‌కుషా అతిథి గృహంలోనే ఆ రాత్రికి ఆయనను వుంచారు. 28 ఉదయం సిబిఐ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఈ నెల 11వరకు రిమాండ్ విధించారు. ఇప్పుడు జగన్ చంచల్‌గూడ జైలులో విఐపి రిమాండ్ నిందితుడుగా వున్నాడు. రాం జెఠ్మలాని వంటి ప్రసిద్ధ న్యాయవాదులు ఢిల్లీ నుండి వచ్చి జగన్ తరపున వాదించారు. జగన్‌ను తమ కస్టడీకి అప్పగించాలన్న సిబిఐ పిటిషన్‌ను కోర్టు కొట్టేసి ఆయనను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపింది.

జగన్ అక్రమాస్తులకు సంబంధించి ఇప్పటికే నిమ్మగడ్డ ప్రసాద్, బ్రహ్మానంద రెడ్డి జైలులో వున్నారు. ఈ కేసులో రెండో నిందితుడిగా వున్న విజయసాయిరెడ్డి బెయిల్‌పై బయటకురావడం తెలిసిందే! వాన్‌పిక్ భూముల కేటాయింపుకు సంబంధించి మంత్రి మోపిదేవి వెంకటరమణను సైతం అరెస్ట్‌చేసి జైల్లోపెట్టారు. వాన్‌పిక్‌కు 27వేల ఎకరాల భూమిని కేటాయించడం, అందుకు ప్రతిఫలంగా మాట్రిక్స్ అధినేత నిమ్మగడ్డ ప్రసాద్ జగతి పబ్లికేషన్స్‌లో 850కోట్లు పెట్టుబడి పెట్టారని, సీఎంగా వై.యస్. వున్నప్పుడు అధికార దుర్వినియోగంతోనే ఇదంతా జరిగిందని సిబిఐ ఆరోపణ. జగన్ అక్రమాస్తులకు సంబంధించి ఇంకా లోతుగా విచారణకు పోతే వివాదాస్పద జీవోలు జారీచేసిన మరో 8మంది మంత్రులకు జైలు తప్పదు. మోపిదేవి వెంకటరమణ అరెస్ట్ జరిగాక మిగిలిన మంత్రులు కూడా వణుకుతున్నారు.

## అధినేత్రి కక్షతోనే...

జగన్ అక్రమాస్తుల గురించి పక్కన పెడదాం. మన రాజకీయాలలో కడిగిన ముత్యం లాంటి నాయకులు ఎవరూ వుండరు. వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్, ఏ.కె.ఆంటోని, అద్వానీ వంటి నాయకులకు తప్పితే ఎక్కువశాతంమంది నాయకుల ఆస్తుల్లో అక్రమాల వాటానే అధికంగా వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ఒక్కడే అక్రమంగా సంపాదించాడా? అంటే సక్రమంగా ఆస్తులు సంపాదించిన ఒక్క నాయకుడు కూడా లేడు. అక్రమాస్తుల నిందితులను పట్టుకుని జైళ్లకు పంపించాలంటే మన రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన కొత్త జైళ్లను నిర్మించకతప్పదు. ఇదే జగన్మోహన్‌రెడ్డి సోనియా కాళ్ల ముందు సాగిలపడి, వారికి దాసోహమని వుంటే ఈ సిబిఐ కేసులుండేవా? ఈ విచారణలుండేవా? జైలుకు పోవడం వుండేదా? ఇవేమీ జరిగేవి కాదు. జగన్ అంతకాకున్నా కాంగ్రెస్ మంత్రివర్గంలో మద్యం మాఫియా, వోక్స్‌వ్యాగన్ కుంభకోణం వంటి ఆరోపణలొచ్చిన నాయకులున్నారు. వారిమీద సిబిఐ విచారణలెందుకు లేవు? కేవలం సోనియా అహంకారాన్ని దెబ్బతీసినందుకే జగన్‌పై ఇన్ని కేసులు... ఇన్ని విచారణలు... తన రాజకీయ జీవితంలోనే కాదు, వ్యక్తిగత జీవితంలోనూ సోనియాను ప్రశ్నించిన వారు లేరు! ఎదిరించి నిలిచినవారు లేరు. ఎదిరించి నిలిచిన శరద్‌పవార్ లాంటోళ్లు మళ్లీ ఆమెతోనే అంటకాగడం చూస్తూనేవున్నాం. కాని జగన్ ఒక్కడే ఆమె అహాన్ని దెబ్బకొట్టాడు. ఆ కసితోనే ఆమె రగిలిపోయింది. ఆ కక్షతోనే జగన్‌ను జైలుకు పంపింది. లేకుంటే దేశాన్ని పట్టి కుదిపేసిన భోఫోర్స్ వంటి కుంభకోణాలనే అటకెక్కించిన సోనియాకు జగన్ ఓ లెఖ్ఖా!

## "విజయ"మ్ము నిశ్చయమ్ముగా...

జగన్ జైలులో వున్నాడు.. విజయమ్మ జనంలోకి బయలుదేరింది. జగన్ అరెస్ట్ పట్ల ప్రజల్లో సానుభూతి పెరిగింది. విజయమ్మ జనంలోకి వచ్చి కన్నీటిబొట్లు రాలిస్తే ఒక్కో కన్నీటిబొట్టు వందల ఓట్లను రాల్చడం ఖాయం. జగన్ అరెస్ట్ పరిణామాలన్నీ ఉపఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులకు వరమే. ఖచ్చితంగా గెలుస్తారన్న స్థానాలలో అభ్యర్థులకు మెజార్టీలు పెరుగుతాయి. గట్టిపోటీని ఎదుర్కొంటున్న స్థానాలలో అభ్యర్థులు గెలిచే అవకాశాలు మెరుగుపడ్డాయి.



జగన్ అరెస్టుకు నిరసనగా దిల్‌కుషా గెస్ట్‌హౌస్ ముందు విజయమ్మ దీక్ష చేపట్టిన సందర్భంగా ఆమెకు మద్దతుగా నిలిచిన కుటుంబసభ్యులు (కుడి నుండి ఎడమకు) వై.వి.సుబ్బారెడ్డి భార్య స్వర్ణమ్మ, విజయమ్మ, జగన్ సోదరి షర్మిల, జగన్ సతీమణి భారతి, జగన్ బావమరిది భార్య (హ్యపీహోం మనోహర్‌రెడ్డి కుమార్తె) వినీల.

## ప్రత్యర్థులకు పండుగ

జగన్ అరెస్ట్‌తో ఆయన ప్రత్యర్థులు పండుగ చేసుకున్నారు. ఎప్పుడూ నవ్వని చంద్రబాబు నవ్వాడు. కాంగ్రెస్ నాయకులు ఆనందంతో తలా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. నీతికి నేనే రోల్‌మోడల్ అని చెప్పుకునే లోక్‌సత్తా జయప్రకాశ్‌నారాయణ అరెస్ట్‌ను సమర్థించాడు. ఒక్క బీజేపీ నాయకులు మాత్రం జగన్ ఒక్కడే అవినీతిపరుడా? మిగిలిన మంత్రుల మాటేంటని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ వ్యూహమేంటి!

జగన్‌కు రాష్ట్రంలో ఇమేజ్ వుందని, ఆయనను అరెస్ట్‌చేస్తే తమ పార్టీ ఇంకొంచెం డామేజీ అవుతుందని కాంగ్రెస్ నాయకులకు తెలుసు. అయితే జగన్‌ను ఏ విధంగా కట్టడి చేయాలనుకుంటున్నారు... జగన్ మీద బొచ్చెడు కేసులు పెడతారు... ఒక కేసులో బెయిల్ వస్తే ఇంకో కేసులో జైలు... జగన్‌ను సుదీర్ఘ కాలం జైలులోనే వుండేలా చేయాలి. అప్పుడు సరైన నాయకత్వం లేక వైయస్సార్ కేడర్ చెల్లాచెదురవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశాల మధ్య అధికార మార్పిడి జరుగుతుంటుందనేది వారి వ్యూహం.

కాని ఇవి పగటికలలేనని అనుకోవచ్చు. జగన్‌ను ఎన్నిరోజులు జైలులో పెట్టినా 2014ఎన్నికల వరకు ప్రజాభిప్రాయం మారదు. ప్రజానిర్ణయంలో మార్పుండదు. జగన్‌ను అరెస్ట్‌లు, వేధింపులతో హీరోను చేసింది కాంగ్రెస్‌వాళ్లే! ఇప్పుడు జీరోను చేయాలంటే కష్టసాధ్యమే...!



Dr. SRK. NEXT GENERATION SCHOOL

ISKCON-CITY A BLOCK, NELLORE - 4. Ph: 2325199, 98480 44762, 99899 33066

Permission Granted by the Govt. of A.P.

2 గంటల సినిమాకు A/C థియేటర్ కావాలి. 4 గంటల వివాహ వేదికకు A/C కావాలి.
అనేక సంవత్సరాల చదువుకు A/C అవసరం లేదా...?

Admissions
Play Class to VI Class 2012-13



Head of the Faculty

Dr. V. Prakasam, M.A., Ph.D.
Rtd Director CIEFL
Academic Director

Mr. Md. Khuddush Ali Baig, M.Sc.,
Former Sr Lecturer in Chemistry
Sri Chaithanya IIT Academy Hyd.
Academic Director

Mr. S. Gamanam, Psychologist
Director STEPFORWARD, Psychologist & Motivator

Very well Trained and Exellent Teachers of Exceptional Talent

HIGHLIGHTS :
- 100% Central A/c School
- 22 Class Rooms of 400 Sqft Each
- 20 Professionally designed Special Rooms of 600 to 800 Sqft
- Limited Home work
- Experienced and Talented Teachers
- Most Attractive Facilities
- First School in Nellore District



P. Krishna Murthy, M.Com.,
Correspondent

Dr. SRK (EM) High School 10th Class Results 2012

9.8 - 15 | 9.7 - 10 | 9.5 - 24 | 9.3 - 32 | 9.2 - 13 | 9.0 - 13

TOTAL : 107

PDF Compressor Free Version



# అంజి చిత్ర నిర్మాణం

ఇదీ నా కథ - 52
(1924 - 2011)




చిరంజీవి శబ్దాలయలో డబ్బింగ్ చెప్తుండగా ఒకరోజు నేనాయన్ను కలిసి 'అంజి' చిత్రం ఏకారణం చేతనైనా ఫెయిలైతే శ్యామ్ భవిష్య త్తేమౌతుంది?, వాడి పిల్లలేమౌతారని నా ఆందోళనను తెలియజేశాను. వెంటనే చిరంజీవి ఆ సందేహం మీకక్కరలేదు రెడ్డిగారు. 'అంజి' చిత్రం అన్ని రికార్డులను బద్దలుకొడుతుందన్నాడు ధీమాగా. అదే జరిగితే నాకంటే సంతోషించేవాడు వుండడు. కాని దురదృష్టవశాత్తూ ఆశించిన ఫలితం రాకపోతే అప్పుడు వాడి గతేమిటి? అన్నాను నేను. అలా ఎప్పటికీ జరగదు. ఒకవేళ జరిగితే శ్యామ్‌ను అంతటితో వదిలేస్తానా తక్షణం నేను, పవన్ చెరొక పిక్చర్ చేసి శ్యామ్‌ను ఆర్థికంగా నిలబెడతాం అన్నాడు చిరంజీవి.

'అంజి' క్లైమాక్స్ పూర్తిగా గ్రాఫిక్స్ మీద ఆధారపడి వుంది. ఆ సంగతి తెలిసి కూడా హృదయం లేని కిరాతకుడు క్రిష్ అదనంగా మరి కొంత డబ్బిస్తే కాని గ్రాఫిక్స్ ఇవ్వనని పేచీపెట్టాడు. ఆ సమస్య తొందరలో పరిష్కారమయ్యేది కాదని, గత్యంతరంలేక బాంబేలోనూ, హైదరాబాద్‌లోనూ హడావుడిగా క్లైమాక్స్‌కు సంబంధించిన గ్రాఫిక్స్‌ను కొంతవరకు పూర్తిచేసి 2004 జనవరి 14వ తేది 'అంజి' రిలీజ్ చేశాడు శ్యామ్.

కాని ఆ చిత్రం మా ఆస్తులన్నిటిని హరించడంతో పాటు కొనుగోలుదారులను కూడా గూబ అదరగొట్టింది. ఈ విషయంలో నేను చిరంజీవిని తప్పుపట్టను. అతను ఆర్థికంగానూ, హార్దికంగానూ మా అబ్బాయికి అనేక విధాలుగా సహాయపడ్డాడు. కాని చిత్రం పరాజయం పాలైతే శ్యామ్‌ను అన్నివిధాలా ఆదుకుంటానని చెప్పిన మాట మాత్రం నిలుపుకోలేదు. ఐనా మా అబ్బాయికీ, చిరంజీవికి గల అనుబంధం అలా కొనసాగుతూనే వుంది.

శ్యామ్ అప్పటి వరకు తీసిన అన్ని చిత్రాలలోనూ టైటిల్లో 'ఎమ్.ఎస్. రెడ్డి సమర్పించు' అని వేసేవాడు. ఆ ఆనవాయితీ 'అంజి'లో పాటించక పోగా స్వర్గీయ విజయభాస్కర్‌రెడ్డిగారి ఫోటో వేసి చిత్రం ఆయనకు అంకితమిచ్చాడు. విజయభాస్కర్‌రెడ్డిగారు వాడికి పిల్లనిచ్చిన మామైతే, నాకు వియ్యంకుడు గదా అని సరిపెట్టుకున్నాను.

## అరుంధతి చిత్ర నిర్మాణం

'అంజి' పిక్చర్ తిరిగి కోలుకోలేనంత దెబ్బతీయడంతో శ్యామ్ మానసికంగా క్రుంగిపోయాడు. ఆ నైరాశ్యం నుండి తేరుకోవడానికి చాలా కాలం పట్టింది. ఈ దఫా అయినా విజయవంతమైన చిత్రం నిర్మించక పోతే పోయిన పరువు నిలబెట్టుకోలేమని భావించాడు శ్యామ్. తప్పు చేయడం మానవ సహజం. మా అబ్బాయి తన తప్పేమిటో తెలుసు కున్నాడు. ఆ తప్పు దిద్దుకొనేందుకు చేసిన ప్రయత్నమే 'అరుంధతి' చిత్రం. కథ మొత్తం హీరోయిన్ చుట్టే తిరుగుతుంది. హీరోయిన్ పాత్రకు అనుష్కను ఎన్నిక చేయడంలోనూ, గ్రాఫిక్స్‌కు 'రాహుల్ నంబియార్' అనే యువకుణ్ణి నియమించడంలోనూ శ్యామ్ తెలివిగా వ్యవహరించాడు. మిగతా నటీనటులు కూడా ఆయా పాత్రలకు అనుగుణంగా కుదిరారు. చిత్రంలో హిందీ నటులు 'సోనూసూద్', 'షియాజీషిండే'తో పాటు హీరోగా దీపక్, బాలనటిగా బేబి దివ్య నటించారు. కైకాల సత్యనారాణ, అన్నపూర్ణ, మనోరమ మొదలైన వారు ఇతర పాత్రలను పోషించారు.

'అరుంధతి'కి కూడా కోడి రామకృష్ణే దర్శకుడు. కళాదర్శకుడు అశోక్. సంగీతం కోటి. ఎడిటర్ మార్తాండ్ వెంకటేష్, ఫైట్ మాస్టర్ విజయ్. ఛాయాగ్రాహకుడు సెంథిల్ కుమార్. అశోక్ సెట్స్ నిర్మాణంలోనూ, దుస్తుల రూపకల్పనలోనూ అద్భుత నైపుణ్యం కనబరిచాడు. 'అరుంధతి' ప్రారంభోత్సవానికి ముందురోజు శ్యామ్ వాళ్ళమ్మతో రేపు ఉదయం

> చిత్రం పరాజయం పాలైతే శ్యామ్‌ను అన్ని విధాలా ఆదుకుంటానని చెప్పిన మాట చిరంజీవి ఏ మాత్రం నిలుపుకోలేదు.

నువ్వు, నాన్న అన్నపూర్ణా స్టూడియోకు వచ్చి మీచేతి మీదుగా పూజా కార్యక్రమాలు జరిపించి నన్నాశీర్వదించండని అడిగాడు. అదే ప్రకారం నేను, నా శ్రీమతి వెళ్ళి జ్యోతి వెలిగించి ఈ చిత్రమైనా అఖండ విజయం సాధించేలా అనుగ్రహించమని భద్రాద్రి రాముణ్ణి వేడుకున్నాం.

నేను వీలు దొరికినప్పుడంతా అన్నపూర్ణా స్టూడియోకి వెళ్ళి 'అరుధంతి' షూటింగ్ చూస్తూ కూర్చునే వాణ్ణి ముఖ్యంగా మహారాణిలా వున్న అనుష్క హావభావాలను చూసి నా హృదయం పరవశించేది. గంట క్షణంలా గడిచిపోయేది. 'అరుంధతి'లో రెండు పాటలే వున్నాయి. ఒకటి డాక్టర్ సి.నారాయణరెడ్డి మరొకటి సిరివెన్నెల సీతారామశాస్త్రి రాశారు.

అటు కోడి రామకృష్ణ, ఇటు శ్యామ్ వాళ్ళు అనుకున్న ఎఫెక్ట్ కోసం ప్రతి షాట్‌లోనూ పట్టువదలని విక్రమార్కుల్లా శ్రమించారు. సుదీర్ఘకాలం షూటింగ్ జరపడంతో 'అరుంధతి' బడ్జెట్ విపరీతంగా పెరిగింది. అయినా శ్యామ్ ఎక్కడా రాజీపడలేదు. 'కోటి' రీరికార్డింగ్ చిత్రానికే హైలెట్‌గా నిలిచింది. 'అరుంధతి' 2009 జనవరి 14న విడుదలై సంచలనాత్మక విజయం సాధించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పది నంది అవార్డులను గెల్చుకొంది. ఆ రోజు నా మనస్సు పుత్రోత్సాహంతో పులకించి పోయింది. అరుంధతితో వాడి ఆర్థిక బాధలు చాలా వరకు తీరాయి. ముఖ్యంగా ఇక్కడొక విషయం చెప్పాలి. ఏ జన్మ ఋణాను బంధమో కానీ, మాగుంట సుబ్బరామిరెడ్డి గారితో నాకు పరిచయమేర్పడిన నాటి నుండి అనునిత్యం ఆయన నా కష్టనష్టాలలో పాలుపంచుకున్నారు. నాకు ఆర్థిక బాధలెదురైన ప్రతిసారీ నేను అడక్కుండానే రెండు చేతులా సహాయమందించారు. అలాంటి మహావ్యక్తి హృదయంలేని కిరాత కుల తుపాకీ గుండ్లకు బలికావడం, హృదయమున్న ప్రతి వ్యక్తినీ కంట తడిపెట్టించింది.

సుబ్బరామిరెడ్డిగారి మరణం తర్వాత కూడా వారి కుటుంబ సభ్యులు నాకు అండదండగా నిల్చారు. ముఖ్యంగా వారి సోదరుడు సుధాకర్ రెడ్డిగారు మా అబ్బాయికి అవసర మైనప్పుడంతా కోట్లాది రూపాయలు వడ్డీలేకుండా అప్పిచ్చి ఆదుకున్నారు. సుబ్బరామిరెడ్డిగారి సతీమణి పార్వతమ్మ, వారి చిన్న తమ్ముడు శ్రీనివాసులురెడ్డి ఇప్పటికీ నన్ను తమ కుటుంబసభ్యులలో ఒకరుగా భావిస్తారు. ముఖ్యంగా గూడూరులో నేను నిర్మించిన సుందరమహాల్‌ను కొన్నప్పుడు చదలవాడ సోదరులు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా హాలు ముఖద్వారంలో పెట్టి వున్న నా చిత్రపటాన్ని వారం తిరక్క ముందే తీసి మూలపడేశారన్న విషయం సుధారకర్‌రెడ్డిగారికి తెలిసి నా కంటే ఎక్కువగా బాధపడ్డారు. ఆలోటు తీర్చేందుకు అదే సుందరమహాల్ ఎదురుగా తన సొంత ఖర్చుతో నా విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు పూనుకున్నారు. సుధాకర్‌రెడ్డిగారి సంకల్పం కార్యరూపం దాలిస్తే నా జన్మ చరితార్థమైనట్లు భావిస్తాను.

## నా విదేశీయానం


టి.అంజయ్యగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండగా మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. అవి మండలి వెంకట కృష్ణారావుగారు అధ్యక్షులుగా వున్న ఇంటర్నేషనల్ తెలుగు ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్, మలేషియా ఆంధ్ర సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 1981 ఏప్రియల్ 14 నుండి మూడు రోజులు జరిగాయి. ఆ సభలకు నేనూ పేకేటి శివరాం సినిమా పరిశ్రమ ప్రతినిధులుగా వెళ్ళాం. నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సభల నిర్వహణ బాధ్యతంతా భుజాన వేసుకున్న అంతర్జాతీయ తెలుగు సమాఖ్య అధ్యక్షులు మండలి వెంకటకృష్ణారావు గారు వివిధ రంగాలకు చెందిన వందలాది మంది తెలుగువాళ్లను రాష్ట్రం నలుమూలల నుండి రప్పించి మలేషియాకు పంపారు. కాని ఆఖరి నిమిషంలో అనివార్య కారణాల వలన ఆయన మద్రాసులోనే నిల్చిపోయారు. వారికి బదులుగా అప్పటి సాంస్కృతిక శాఖామాత్యులు భాట్టం శ్రీరామమూర్తి గారు మహాసభలకు హాజరయ్యారు.

(ఇంకా వుంది)

నెల్లూరు విశేషాల అక్షర గ్రంథం
పాఠకులతో పెనవేసుకుపోయిన ఆత్మబంధం
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award
2004, 2005 & 2006


కె. ధనుంజయరెడ్డి
చైర్మన్


కె. దీపక్‌రామ్‌రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

హోటల్ డి.ఆర్. ఉత్తమ


దండాయుధపురం, నెల్లూరు.


పత్రికా రంగంలో 31 వసంతాల ప్రస్థానాన్ని
దిగ్విజయంగా పూర్తిచేసుకుని జూన్ 5, 2012న
32వ వడి లోకి అడుగుపెడుతున్న
లాయర్
జాతీయ తెలుగు వారపత్రికకు
అభినందనలు.
ఎన్. మనోహర్‌రెడ్డి
మేనేజిమెంట్ & స్టాఫ్
నర్తకి
ఏ/సి. 70 ఎంఎం డిటియస్
ఆర్.ఆర్.స్ట్రీట్, నెల్లూరు.

నిష్పక్షపాత వార్తలకు ప్రతీక ... సింహపురి మానసపుత్రిక ...

# లాయర్

జాతీయ తెలుగు వారపత్రికకు

31వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.











## నెల్లూరీయులకు శుభవార్త ...

### కె.బి.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ వారి

## హౌసింగ్ ప్రాజెక్టు ప్రారంభం.

200 డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ హౌసస్
అందరికి అందుబాటు రేట్లతో సువిశాల ప్రాంగణంలో
నెల్లూరీయులకు కానుకగా మా రెండవ హౌసింగ్ ప్రాజెక్టు

## కావేరి గ్రీన్‌పార్క్

గొలగమూడి రోడ్డు, నెల్లూరు.

- గొలగమూడి రోడ్డును ఆనుకుని సువిశాల ప్రాంగణంలో 'కావేరి గ్రీన్‌పార్క్' రూపకల్పన.
- 60'x40', 33.33 అంకణముల స్థలంలో 10అంకణముల డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు కేవలం **రూ॥17,00,000 (పదిహేడులక్షలకే).**
- 40'x40', 22.22 అంకణముల స్థలంలో 10 అంకణముల డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు కేవలం **రూ॥13,00,000 (పదమూడు లక్షలకే).**
- 11% వడ్డీతో 20సంవత్సరముల వరకూ దీర్ఘకాల లోను వసతి కలదు.
- "కావేరి గ్రీన్‌పార్క్" నందు ప్లాటు కొన్నవెంటనే, రిజిష్టరు జరిగిన తక్షణమే ఇంటి నిర్మాణం ప్రారంభించబడును.
- ఇంటి నిర్మాణ సమయంలో ఎలాంటి పైకము చెల్లించనవసరం లేదు.
- 6నెలల వ్యవధిలో మీ సొంత ఇంటి కలను నిజం చేసి ఇస్తాం.

### మా మొదటి గృహ నిర్మాణ ప్రాజెక్ట్



నెల్లూరు పొదలకూరు రోడ్డులోని
కొత్తూరునందు
100 డబుల్‌బెడ్‌రూం
గృహాలతో అత్యంత
నాణ్యతతో నిర్మించబడి,
నెల్లూరీయుల ప్రేమని చూరగొన్న

## కావేరి నగర్



షిరిడి సాయినాథుని
దివ్య ఆశీస్సులతో
"కావేరి నగర్" నందు
బాబా ఆలయం నిర్మించాం.

వివరములకు:

## కె.బి.ఆర్. కన్‌స్ట్రక్షన్స్

గ్రౌండ్‌ఫ్లోర్, కావేరి ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్, బెజవాడ గోపాలరెడ్డి సర్కిల్,
మినీబైపాస్‌రోడ్డు, నెల్లూరు - 524 003.
సెల్: 98490 47995, 98496 57995.

ప్రజల నమ్మకమే మా పెట్టుబడి...
ఉన్నత ప్రమాణాలతో మా కట్టుబడి!

Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road Magunta Layout, NELLORE-52 03. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.